

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 6 అక్టోబర్ 2024 13 పేజీలు


## ఓటర్ జాబితా @

# తప్పుల తడాక.....



- ఒక్క కుటుంబంలోని వ్యక్తుల ఓట్లు రెండు వార్డుల్లో
- చనిపోయిన వారి ఓట్ల తొలగింపు లేదు
- ఇష్టానుసారంగా జాబితా తయారు
- క్షేత్ర స్థాయిలో అధికారుల పర్యవేక్షణ కరువు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ జిల్లాలోని పలు మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల కొరకు విడుదల చేసిన ఓటర్ల జాబితా తప్పుల తడాకతో నిండి ఉంది. ఒక వార్డులో గల ఒకే కుటుంబ సభ్యుల ఓట్లు ఒకే వార్డులో కాకుండా వివిధ వార్డుల్లో వేయడం జరిగింది. ఒకరి ఫోటోకు బదులు మరొకరి ఫోటో చేర్చడం జరిగింది. దీనితోపాటు ఎన్నో ఏళ్లుగా చనిపోయిన వ్యక్తుల ఓట్ల తొలగించడం లేదు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితాను తయారు చేయవలసిన బిఎల్ఓలు క్షేత్రస్థాయిలో పర్యటించకుండా కేవలం ఒకే చోట కూర్చుని అవగాహన లోపంతో ఓట్ల జాబితాను తయారు చేయడం జరిగిందని పలువురు వాపోతున్నారు. గ్రామంలో లేని వారి ఓట్లను తొలగించకుండా.. ఉన్నవారి ఓట్లను తొలగించడం చర్చనీయాంశంగా మారింది. సరైన అవగాహన లేని వారితో ఓటరు జాబితాను తయారు చేయడం జరిగిందని తద్వారా అసలైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు జాబితా తయారీలో జరుగుతున్న అవకతవకలన తప్పులను పరిశీలించి నూతల ఓటర్ జాబితా తయారు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### పూలని దేవతలా పూజించే

## గొప్ప పండుగ బతుకమ్మ

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

సూర్య జగిత్యాల ప్రతినిధి



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సముదాయంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు వారి వారి శాఖల ద్వారా బతుకమ్మను తీరొక్క పూలతో తయారు చేసి మధ్యలో పెట్టి కోలాటాలు ఉయ్యాల పాటలు డీజే పాటల నడుమ బతుకమ్మ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయన సతిమణితో కలిసి ఉద్యోగులతో బతుకమ్మ ఆడి పాడి వేడుకలలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. మన పండగ మన సంస్కృతి మన సాంప్రదాయానికి ప్రతీక (మిగతా 2లో)



## అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

**- తీరొక్క కూరగాయలతో మహాదుర్గాదేవికి శాఖంబరి అలంకరణ**

సూర్య కరీంనగర్ ప్రతినిధి

శ్రీ దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా మూడోరోజైన శనివారం నాడు అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నిన్న డ్రై ఫ్రూట్స్ తో ముగ్గురు అమ్మలను అందంగా ముస్తాబు చేయగా, నేడు కూరగాయలతో శ్రీ మహాదుర్గ అమ్మవారికి శాఖంబరి అలంకరణ చేశారు. (మిగతా 2లో)



## కోరుట్ల ఎస్సై శ్వేత సస్పెండ్

సూర్య- కోరుట్ల



కోరుట్ల పోలీస్ స్టేషన్లో ఎస్సై- 2 గా విధులు నిర్వహిస్తున్న శ్వేతను మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ శుక్రవారం రాత్రి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. కొన్ని రోజుల క్రితం జగిత్యాల పట్టణానికి చెందిన శివకుమార్ను భార్యాభర్తల విషయమై ఆయనపై చేయి చేసుకోగా మనస్థాపానికి గురైన శివకుమార్ ఆత్మహత్య ప్రయత్నం చేసి చేసుకున్నాడు. హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతి చెందగా దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి నివేదిక ఆధారంగా ఎస్సై శ్వేతను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఖరీఫ్ సీజన్ "ఏ "గ్రేడ్ ధాన్యం మద్దతు ధర 2320

## - కామన్ రకానికి 2300 - అదనపు కలెక్టర్ పి.రాంబాబు

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**
2024-25 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి "ఏ" గ్రేడ్ ధాన్యము మద్దతు ధరను 2320 గా, కామన్ రకానికి 2300 రూపాయలుగా ప్రభుత్వం ధర నిర్వహించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు తెలిపారు. జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయములో ఖరీఫ్ 2024-25 యొక్క వరిధాన్యం కొనుగోలుకి సంభందించి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సన్నాహక సమావేశం నిర్వహించినారు.సమావేశములో అదనపు కలెక్టర్ సూచనలు ఇస్తూ ఖరీఫ్ సీజన్ లో మద్ధతు ధర ఒక క్వింటాళు గ్రేడ్- ఏ రకానికి గాను -రూ. 2320/-, కామన్ రకానికి గాను - రూ.2300/- గా ప్రభుత్వం నిర్ణయించిందని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి రూ.500/-రూపాయల బోనస్ ని ప్రకటించిందని తెలియజేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం సన్న రకాల ధాన్యాలను ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి వ్యవసాయ విస్తరణ అధికారితో సమన్వయం చేసుకుంటూ గుర్తించాలని, వీటిని కోనుగోలు చేసిన తర్వాత ప్రత్యేకంగా కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు.ఏ గ్రామాలలో సన్న రకం దాన్యం సాగు చేశారో, అక్కడి కొనుగోలు కేంద్రాలలో సన్న రకం ధాన్యం కొనుగోలుకు ప్రత్యేక కాంటాలు ఏర్పాటు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక నెంబర్ కేటాయించాలని, సన్న రకం



దాన్యం బ్యాగుల పై ప్రత్యేకమైన రంగుతో ఆ నెంబర్ వేయాలని తెలిపారు.కొనుగోలు కేంద్రంలో సరిపడా ఆటోమేటిక్ ప్యాడి క్లీనింగ్ మెషిన్స్ అందుబాటులో ఉంచాలని, టోకెన్ పద్ధతి పాటించాలని, రైతులకు సరిపడు టార్పాలిన్ కవర్స్ అందుబాటులో ఉంచాలని, ఏరోజుకు ఆ రోజు ధాన్యం నాణ్యత పరీక్షించి రికార్డులో నమోదు చేయాలనీ తెలిపారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలు కు సంబంధించిన నివేదిక సమర్పించాలని, దాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి అవసరమైన శిక్షణ అందజేయాలని సూచించారు.ధాన్యం నాణ్యత ప్రమాణాల పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు.సన్నరకం, దొడ్డురకం వడ్లను గుర్తించుటకు గాను గ్రెయిన్ కాలిపర్స్ సన్న వరి గుర్తింపు కోసం డయల్ మైక్రో మీటర్ ప్రతి కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో ఉంచుకోవాలని సంభందిత శాఖల అధికారులని ఆదేశించినారు. అదేవిధంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగారికి తగు సూచనలు ఇస్తూ, వ్యవసాయ విస్తరణ అధికారులను సన్నరకం, దొడ్డు రకం వడ్లను గుర్తించే విషయంలో జాగ్రతగా వ్యవహరించాలని ఆదేశించినారు. ప్రతి కొనుగోలు కేంద్రాలలో సరిపడా హమాలీలను ముందుగానే సమకూర్చుకోవాలని కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలతో లేకపోతే సంబంధిత పౌరసరఫరా క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారము ఇవ్వాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని ఇ విషయంలో చాలా జాగ్రతగా వ్యవహరించాలని ఆదేశించారు. అదేవిధంగా వరి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే రైస్ మిల్లులకి తరలించి సకాలంలో రైతులకు వారి వారి ఖాతాలలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశములో జిల్లా పౌరసరఫరాల అధికారి , జిల్లా మేనేజర్ పౌరసరఫరా సంస్థ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి , జిల్లా సహకార శాఖ అధికారి , జిల్లా వ్యవసాయ అధికారి , జిల్లా సహాయ కమీషనర్ లేబర్ డిపార్టుమెంటు , జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి , జిల్లా రవాణా శాఖ అధికారి, పౌరసరఫరా క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూలని దేవతలా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ

(మొదటి పేజి తరువాయి)

ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక అన్నారు. తొమ్మిది రోజులపాటు అడబిడ్డలు అందరూ కలిసి తీరొక్క పూలు, తీరొక్క రంగులతో ఆడుకునే గొప్ప పండగ బతుకమ్మ అని అన్నారు. మహిళలు ఎంతో ఇష్టంతో పూలను పేర్చి గౌరమ్మను తీర్చి కోరిన కోరికలు ఫలించాలనే నమ్మకంతో ఈ బతుకమ్మ పండుగ జరుపుతారని, ప్రపంచంలో పూలను పూజించి ప్రకృతి ని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని ఇలాంటి సంస్కృతి మన తెలంగాణలోనే ఉందని, బతుకమ్మ పండుగను అధికారికంగా రాష్ట్ర పండుగగా గుర్తించారని అన్నారు. ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని, బతుకమ్మ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, గౌతమ్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరేష్, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, వివిధ జిల్లా శాఖ అధికారులు, మహిళా ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

(మొదటి పేజి తరువాయి)

అమ్మవార్లను దర్శించుకునేందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోపాటు రాష్ట్రం నలువైపుల నుండి తరలివస్తున్నారు. ముఖ్యంగా వేలాది మంది భవానీ మాల ధరించిన భక్తుల నినాదాలతో మహాశక్తి ఆలయమంతా మారుమోగుతోంది. మరోవైపు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ భవానీ భక్తులతో కలిసి ఆలయంలో జరిగే పూజల్లో పాల్గొన్నారు. ఉదయం నుండి రాత్రి పొద్దుపోయే వరకు ఆలయంలోనే ఉంటూ ఒకవైపు వివిధ సమస్యలపై తనను కలిసేందుకు వస్తున్న ప్రజల విజ్ఞాపనలు స్వీకరిస్తూ... మరోవైపు భవానీ భక్తులతో కలిసి అమ్మవారిని సేవిస్తున్నారు. మరోవైపు తెల్లవారుజామునే అలంకరణను పూర్తి చేసి భక్తులకు దర్శనం కావిస్తున్నారు. అంతేగాకుండా ప్రత్యేక రీతిలో 10 రకాల హారతులు ఇస్తున్నారు. అర్ధరాత్రి మహాశక్తి అమ్మవార్లకు చేసే అభిషేకాలు హైలైట్స్ గా నిలుస్తున్నాయి.న్నింటినీ విద్యుత్ దీపాలతో అలంకరించడంతో వెలుగు జిలుగులతో జిగేల్ మంటున్నాయి. సమస్త హిందూ బంధువులందరూ నవరాత్రి ఉత్సవాల్లో, పూజా కార్యక్రమాల్లో పాల్గొని జగదాంబ మూర్తుల కరుణాకటాక్షాలకు పాత్రులు కాగలరని మహాశక్తి ఆలయ నిర్వాహకులు కోరారు.

## బిజెపి కరీంనగర్ జిల్లా ధార్మిక సెల్ నూతన కమిటీ

### - కన్వీనర్‌గా నిరంజన్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా ధార్మిక సెల్ నూతన కమిటీ ఏర్పాటయింది. కన్వీనర్ గా బొందుగులపటి నిరంజన్ రావు, జెయింట్ కన్వీనర్ లుగా ఏరబాటి శశికాంత్, జనుమంచి విజయ్ కుమార్ శర్మ లు నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి నియామకపు ప్రకటన విడుదల చేశారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర హెూమ్ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా వారు నియామకపు ఉత్తర్వులను అందుకున్నారు. బిజెపి ధార్మిక సెల్ కు నూతనంగా నియమితులైన బాధ్యులు మాట్లాడుతూ బిజెపి ధార్మిక సెల్ ను జిల్లావ్యాప్తంగా బలోపేతం చేయడానికి తగిన కృషి చేస్తామన్నారు. ధార్మిక, ధర్మ రక్షణ కోసం ఏర్పాటైన ఇట్టి సెల్ ఆధ్వర్యంలో తగిన క కార్యక్రమాలు చేపట్టి ముందు కొనసాగుతామని వారు ఈ సందర్భంగా తెలిపారు. బిజెపి ధార్మిక సెల్ బాధ్యులుగా తమ నియామకానికి సహకరించిన బిజెపి శ్రేణులు అందరికీ , ముఖ్యంగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ , జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి లకు వారు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ,ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండపాలను సందర్శించిన అనుమల్ల

**సూర్య కొత్తపల్లి**

కొత్తపెల్లి పట్టణంలోని పలు దుర్గాదేవి మండపాలను కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ అను మల్ల చంద్రమౌళి సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గాదేవి కరుణాకటాక్షాలు కొత్తపల్లి పట్టణ ప్రజలపై ఉండాలని దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు .ఆయన వెంట అనుమల్ల మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

## నవదుర్గా మాతను దర్శించుకున్న ప్రభుత్వ విప్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని గోవింద పల్లె నవ దుర్గ నగర్ లో కొలువైన నవదుర్గ పీఠ క్షేత్రాన్ని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిశాంత్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## యువత కోసం స్వచ్ఛందంగా కోచింగ్ సెంటర్ల ఏర్పాటుకు కృషి

### - అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

**సూర్య చొప్పదండి**



చదువుకున్న ప్రతి- ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత తనపై ఉందని, యువతకు పోటీ పరీక్షలకు హాజరయ్యేలా ఉచిత కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం చొప్పదండి పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. పలు ప్రైవేటు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులతో, అధ్యాపకులతో పట్టభద్రులతో సమావేశం నిర్వహించి ఓటు నమోదు పై అవగాహన కల్పించారు.రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు పలుకాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. తనసొంత ఖర్చులతో ఎమ్మెల్సీ పరిధిలోని ప్రతి జిల్లా కేంద్రంలో కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతాన న్నారు.అంతకు ముందు చొప్పదండిలోని పలు భవాని మాత ఆలయాలు సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక యువత నరేందర్ రెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించారు.



## వెంకట స్వామి సేవలు మరువలేనివి

### - తహసిల్దార్ జమీర్

**సూర్య జగిత్యాల**



దివంగత మాజీ కేంద్రమంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం వెంకటస్వామి సేవలు మరువలేనివని సారంగాపూర్ తహసిల్దార్ జమీర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంకట స్వామి జయంతి సందర్భంగా రాష్ట్ర పండుగ వేడుకలు నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయగా శనివారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఆయన జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల గిర్ధవార్ భాస్కర రావు, జూనియర్ సహాయకులు పూదూరి మల్లేష్,చేర్పూరి రాజేష్, మెండే రజిత,ధరణి ఆపరేటర్ శ్రీధర్ లు పాల్గొన్నారు.

## ఉప కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయండి

### - బేడ బుడగ జంగం, జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే వెనుకబడిన కులాలకు మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని, ఎస్సి ఉప కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని బేడ బుడగ జంగం, జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు అన్నారు. శనివారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎస్సి ఉప కులాలకు కార్పొరేషన్ ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ప్రయోజనం కలుగుతుందని అన్నారు. గత కొన్ని ఏళ్లుగా హుజురాబాద్ లోని బుడగ జంగం కాలనీలో నివసిస్తున్న ప్రజల ఇబ్బందులు ఎవరూ తీర్చలేదని, హామీలు ఇచ్చిన వారు తప్ప పరిష్కరించిన వారు లేరని అన్నారు. కానీ ఇటీవల హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ కు తమ సమస్యను విన్నవించిన వెంటనే కాలనీకి వచ్చి సమస్యలను విని తెలుసుకొని రోడ్లపై మొరం పోయించి తాత్కాలిక పరిష్కారం చూపారన్నారు. అధికారులకు చెప్పి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానన్న ప్రణవ్ బాబుకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తుర్పాటి లింగయ్య, రాష్ట్ర నాయకులు వానరాశి జాన్, చింతలంజి, మండల నాయకులు కడమంచి స్వామి, తూర్పాటి శంకర్, తూర్పాటి రామచంద్రం, గంధం మధు, భూతం అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవి అవతారంలో దుర్గామాత

**సూర్య సిరిసిల్ల టౌన్**



దసరా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా జరుగుతున్నాయి.సిరిసిల్లలో నెలకొల్పిన పలు మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిరిసిల్ల పట్టణంలోని సుభాష్ నగర్, మార్కండేయ వీధి,నెహ్రూ నగర్,బి వై నగర్, వెంకంపేట,శాంతినగర్ వార్డులలో నెలకొల్పిన దుర్గామాత మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.దుర్గామాత అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది.మహిళలు భారీగా తరలివచ్చి అమ్మవారికి ఓడి బియ్యం సమర్పిం చారు. మరోవైపు కట్న కానుకలు అప్పగించారు.ఈ సందర్భంగా పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.వేలాది మంది భక్తులు తరలివచ్చి దుర్గామాతను దర్శించుకుని అన్నప్రసాదం పొందారు.

# దేశంలో మహిళలకు రక్షణ లేదు

## - వి మైథిలి

**సూర్య కరీంనగర్ టౌన్**




దేశంలో మహిళలకు రక్షణ కరువైందని స్త్రీ స్వేచ్ఛగా పురుషులతో సమానమైన జీవితాన్ని గడిపే అవకాశం లేకుండా పోయిందని ఎల్ఐసి లో మహిళా ఉద్యోగుల సమన్వయ కమిటీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ వి మైథిలి ఆవేదన వ్యక్తం చేశారు.ఎల్ఐసి ఉద్యోగ సంఘం ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మహిళ విభాగం ఆధ్వర్యంలో స్థానిక కట్ట రాంపూర్ లోని సుగుణాకర్ భవన్లో 12వ మహిళ ఉద్యోగుల సమావేశం నిర్వహించారు దీనికి ముఖ్యఅతిథిగా మైథిలి హాజరై మాట్లాడారు. పోయిన ఏడాది ఆగస్టు 15న ప్రధాని ప్రసంగిస్తూ మహిళల మీద అఘాయిత్యాలు చేసే వారిని విడిచి పెట్టే ప్రసక్తే లేదని అంటూనే, అదే రోజు గుజరాత్లో బిల్కిస్ బానో కేసులో ముద్దాయిలందరినీ విడిచిపెట్టిన విషయంపై ఒక్క మాట కూడా మాట్లాడలేదని విమర్శించారు. అలాగే మణిపూర్ లో మహిళలపై జరిగిన దారుణాలపై, ఇటీవల ఆర్ జి కర్ ఆసుపత్రిలో మేడికో పై జరిగిన హత్యాచారంపై కూడా మోదీ మౌనంగానే ఉన్నారని ఇది దేశంలో మహిళల భద్రత పట్ల వారి చిత్తశుద్ధిని తెలియజేస్తుందని అన్నారు. 2021 ప్రభుత్వ లెక్కల ప్రకారమే ప్రతి గంటకు 49 మహిళల మీద దాడి చేసిన కేసులు నమోదవుతున్నాయని అలాగే ప్రతిరోజు 86 అత్యాచార సంఘటనలు నమోదు అవుతున్నాయి. ఇది చాలా తీవ్రమైన విషయమని మహిళా ఉద్యోగులుగా బాధ్యతతో దీనికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. అదృష్టవశాత్తు ఎల్ఐసి లో కార్మికుల శ్రేయస్సును కాపాడే ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉండడం వల్ల మహిళలు స్వేచ్ఛగా గౌరవంగా ఉద్యోగాలు చేసుకుంటున్నారని యూనియన్ నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. మహిళా సబ్ కమిటీ సభ్యులు ఆర్ శ్రీలత అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి అతిథులుగా జోనల్ ఫెడరేషన్ ఉపాధ్యక్షురాలు పి సుజాత, సికింద్రాబాద్ డివిజన్ కోశాధికారి ఉషశ్రీ, కరీంనగర్ ఐద్వా బాధ్యులు నాగరాణి, కరీంనగర్ డివిజన్ అధ్యక్షులు ఏ రామ్మోహన్ రావు కరీంనగర్ ఎల్ఐసి సీనియర్ డివిషనల్ మేనేజర్ ఎస్ వి ప్రసాద్ రావు హాజరయ్యి ప్రసంగించారు. కన్వీనర్ జి వాణి 2023-24 సంవత్సరానికి నివేదికను సమర్పించారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం: కన్వీనర్ జి వాణి కో కన్వీనర్ వి బాల సుధారాణి సభ్యులు ఆర్ శ్రీలత ఎస్ ఎస్ శ్రీదేవి మీడియా కమిటీ సభ్యులు కే శ్రీదేవి శ్రీలత తీర్మానాలు: మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని మహిళా సాధికారికత కోసం మరిన్ని చట్టాలు తేవాలని మహిళలపై అత్యాచారాలు నివారణకు చర్యలు చేపట్టాలని శిక్షలను వేగవంతం చేసి న్యాయం జరిగేలా చూడాలని పెరుగుతున్న ధరలను తగ్గించాలని కూలీ వేతనాలలో లింగ బేధం లేకుండా చూడాలని తదితర తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సమావేశంలో డివిజనల్ నాయకులు డి సూర్య కళ పి బసవేశ్వర్ సి అనుపమ ఎం శ్రీలత ఆర్ వెంకటరమణ డివో యూనిట్ నాయకులు ప్రభాకర చారి మల్లేశం బ్రాంచ్ వన్ నాయకులు డి శ్రీనివాస్ బి శ్రీనివాస్ పెన్షనర్స్ సంఘం బాధ్యులు లక్ష్మీకాంతం రాజేందర్ లతోపాటు డివిజన్ మొత్తం నుండి అధిక సంఖ్యలో మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.

## దీపావళి సందర్భంగా తాత్కాలిక బాణసంచా దుకాణాల దరఖాస్తుల గడువు అక్టోబర్ 12 వరకు

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలిక బాణసంచా విక్రయ కేంద్రాల ఏర్పాటు కోసం వ్యాపారులు ఈనెల అక్టోబర్ 12వ తేదీలోగా పోలీస్ కమిషనరేట్ ఆఫీస్ నందు దరఖాస్తు చేసుకోవాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తిస్థాయిలో నియమ నిబంధనలు, రక్షణ చర్యలు చేపట్టిన వారికే అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. బాణసంచా విక్రయాలు జరిపే వ్యాపారులు వివిధ ప్రభుత్వ శాఖల నిరభ్యంతర పత్రాలు పొందిన తర్వాతే దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. అనంతరం ఆ ప్రాంతంలోని భద్రత చర్యలు పరిశీలించి అనుమతులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.దరఖాస్తు చేసుకునే వ్యాపారులు దరఖాస్తు ఫారంతోపాటు ఆధార్ కార్డు, వారి వారి పదవ తరగతి మెమో, 600 రూపాయల చలాన్ ను జతచేస్తూ, ఐదు సెట్స్ల జిరాక్స్ కాపీలను పోలీస్ కమిషనరేట్ కార్యాలయంనందు అందజేయాలని సూచించారు. ఈనెల 12వ తేదీ తర్వాత అందజేసే దరఖాస్తులు స్వీకరించబడవని స్పష్టం చేశారు.నిర్దేశించిన ప్రాంతాల్లో కాకుండా ప్రజలు నివసించే ప్రాంతాలు, వివిధ దుకాణాల వద్ద మరియు ఇతర ప్రదేశాలలో చట్టాన్ని అతిక్రమించి బాణసంచా విక్రయాలకు పాల్పడితే ప్రజల రక్షణకు భంగం వాటిల్లే అవకాశం ఉన్నందున అట్టి వ్యాపారులపట్ల కఠినంగా వ్యవహరించడమే కాకుండా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## దుర్గాదేవి వద్ద అన్నప్రాసదం

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలోని శ్రీదేవి యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు 17 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. శనివారం అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూజలో నిమగ్నమయ్యారు.ఈ కార్యక్రమంలో శ్రీదేవి యువసేన సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.జి.ఎఫ్ క్రికెట్ 14-విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైన సెయింట్ జార్జ్(CBSE) విద్యార్థి

**సూర్య కొత్తపల్లి**



ఇటీవల కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో జరిగినటువంటి ఎస్.జి.ఎఫ్ క్రికెట్ 14-విభాగంలో సెయింట్ జార్జ్-CBSE విద్యార్థులు ఆరుగురు పాల్గొనగా శ్రీ దీక్షిత్ (9వ తరగతి) కరీంనగర్ జిల్లా జట్టుకి ఎంపికయ్యాడు. అక్టోబర్ 4న సిరిసిల్లలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి ఎస్.జి.ఎఫ్ 14-విభాగంలో కరీంనగర్ జట్టు తరఫున శ్రీ దీక్షిత్ ఆడి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గెలుచుకొని జిల్లా స్థాయి జట్టుకు ఎంపికయ్యాడు. తదుపరి కరీంనగర్ జట్టు తరఫున రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు అక్టోబర్ 8న గద్వాల్ లో ఆడబోతున్నాడని మరియు ఇందులో కూడా ఎంపికయి రాష్ట్రస్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికవ్వాలని చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి గారు వాక్యానించారు. ఇందులో భాగంగా క్రికెట్ కోచ్ సాయినాథ్ గారిని, శ్రీ దీక్షిత్ని మరియు ఎంతో ప్రోత్సహించినటువంటి తల్లిదండ్రులను అభినందించారు.

## వాగేశ్వరిలో బతుకమ్మ సంబరాలు

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలంలోని వాగేశ్వరి విద్యాసంస్థలలో శనివారము బతుకమ్మ సంబరాలను వైభవంగా నిర్వహించారని "విద్యాసంస్థల జనరల్ సెక్రటరీ డా. గంగ్ర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ బతుకమ్మ వేడుకల్లో విద్యాసంస్థల కోశాధికారి గంగ్ర శోభారాణి ముఖ్య అతిథిగా పాల్గొనగా విద్యార్థులు, మహిళా అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది బతుకమ్మ కోలాటం ఆడుతూ భారీ సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు బతుకమ్మ తయారీ పోటీలను నిర్వహించి ప్రతి విభాగములోను, ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ డా. డి.శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు వి. వినోద్, సి.హెచ్ ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. సి.హెచ్.శ్రీనివాస్, ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపాల్స్ డా.ఎం. శ్రీనివాస్ రెడ్డి, డా. రామక్రిష్ణ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాను చదువుకున్న పాఠశాల గది నిర్మాణం కొరకు విరాళం ఇచ్చిన పూర్వ విద్యార్థులు

**సూర్య కరీంనగర్ టౌన్**



శ్రీ సరస్వతీ విద్యాపీఠం ద్వారా నిర్వహింపబడుచున్న శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల, కరీంనగరమును ఇంటర్నేషనల్ స్కూల్గా మార్పు చేయుటకు విద్యాపీఠం సంకల్పించినది. అందులో భాగంగా పాఠశాలలో చేపట్టిన భవన నిర్మాణంలో ఒక గదికి ముక్క హరీష్ బాబు-రాజశ్రీ వారి కుమారులు ముక్క ఆదిత్య, ముక్క విష్ణు 8,00,000/- రూపాయలు విరాళంగా అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సమితి అధ్యక్షులు డా.చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, డా.విష్ణువర్ధన్ రెడ్డి, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారని ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల యందు జిల్లా ఇంటర్ విద్యాధికారి జి. జగన్మోహన్ రెడ్డి దుర్గామాత విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి గౌరమ్మకు మొక్కి బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలింటీర్స్, విద్యార్థినులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో కాకాకు నివాళి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర సాధనకు కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీ వెంకట స్వామి (కాకా) చేసిన సేవలు మరువలేనివని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో కాకా జయంతి అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్తో పాటు డీఆర్ఓ పవన్ కుమార్ కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయంతి వేడుకల్లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కనుల పండువగా దుర్గా భవానీ నవరాత్రోత్సవాలు

**- కౌమారీ అలంకరణలో అమ్మవారు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ మండలం నగునూర్లోని శ్రీదుర్గా భవానీ ఆలయంలో దుర్గాభవానీ నవరాత్రులు వైభవంగా ప్రారంభమైనాయి. మూడవ రోజైనా శనివారం దుర్గాభవానీ అమ్మవారు కౌమరీ అలంకరణలో నెమలి వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు, ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక హారతులిచ్చి పూజలు నిర్వహించారు. అమ్మవారి దీక్షదారులకు, భక్తులకు అన్నప్రసాద వితరణ చేసారు, ముత్తాదువులు అమ్మవారిని దర్శించుకుని చీరేసారె పెట్టి ఓడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## అల్ ఇండియా మెడికల్ కౌన్సిల్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ అల్ ఇండియా మెడికల్ కౌన్సిల్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎనమల్ల నరేష్ను శనివారం వారి నివాసంలో మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ మర్యాదపూర్వకంగా కలిసి వారికి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమాజంలో డాక్టర్లను దేవుడితో సమానంగా చూస్తారని అలాంటి డాక్టర్ సంఘానికే సేవలు చేసే అవకాశం డాక్టర్ నరేష్కు రావడం చాలా సంతోషంగా ఉందని నరేష్ నాయకత్వంలో అల్ ఇండియా మెడికల్ కౌన్సిల్ ఈ కరీంనగర్ జిల్లాలో అభివృద్ది చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం మాజీ కార్పొరేటర్ సాదవేణి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కెమాసారం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్లో ట్రాక్టర్ బోల్తా

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహత్మా నగర్ గ్రామంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల వద్ద కరీంనగర్ నుండి చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి రెడ్డి పల్లెకు బయలుదేరిన ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ఘటనలో ట్రాక్టర్ యజమాని బరిగల శ్రీకాంత్ కు గాయాలు కాగా ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల
ఆదివారం 6 అక్టోబర్ 2024



# ప్రణాళిక బద్ధంగా రేషన్ కార్డుల జారీ

## - మిగిలిన రైతులకు రుణాలు మాఫీ చేసి తీరుతాం - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య జగిత్యాల**



భవిష్యత్తులో రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ విషయంలో ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తాం,అర్హులైన ప్రతీ పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తాం అని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని మొత్తం అప్పుల ఊబిలోకి నెట్టేసి మిగులు రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చి గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్రాన్ని అప్పజెప్పారన్నారు. రాష్ట్రం ఎంత ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రైతులకు 2 లక్షల రూపాయల వరకు రుణాలను మాఫీ చేయడం జరిగిందన్నారు. జిల్లాకు చెందిన 65,970 మంది రైతులకు,5 వందల కోట్ల రూపాయలతో 2 లక్షల రూపాయల రుణాలను మాఫీ చేశామని, అధి ధర్నాలో పాల్గొన్న వారికి తెలిదా అన్నారు. కొన్ని సాంకేతిక లోపల వల్ల రుణాలు మాఫీ కాని రైతుల నుండి సంబంధిత వ్యవసాయ అధికారులు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుంది.ఇప్పటివరకు 4 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు. 65 వేలకు పైగా రైతులకు రుణాలు మాఫీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం 4 వేలకు పైగా ఉన్న రైతులకు రుణాలను మాఫీ చేయలేదా, మిగిలిన 4 వేల మంది రైతులకు కూడా పూర్తిగా రుణాలు మాఫీ చేయించే బాధ్యత మేము తీసుకుంటాం అన్నారు. ధర్నాలు చేసిన నాయకులు ఒక్కసారి గుండెమీద చేయి వేసుకొని చెప్పలి. కేసీఆర్ ఎంతమందికి రుణాలను మాఫీ చేశారు. వరదల వల్ల నష్టపోయిన ఎంత మంది రైతులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు అని ప్రశ్నించారు. త్వరలోనే మిగిలిన రైతులకు రుణాలు మాఫీ చేసి తీరుతాం అన్నారు. రైతాంగానికి కూడా మేము విజ్ఞప్తి చేస్తున్నాం.వారి స్వార్థం కోసం,స్వలాభం కోసం పనిచేసే బి.ఆర్.ఎస్ నాయకుల అసత్యపు మాటల్ని నమ్మకండి అన్నారు. గల్ఫ్ కార్మికులు ప్రమాదవశాత్తు బయటి దేశంలో మృతి చెందితే వారి కుటుంబానికి అండగా ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చట్టాన్ని తీసుకు వచ్చిందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ విజయలక్ష్మి, నాయకులు బండ శంకర్ పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

## - ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ

**సూర్య జగిత్యాల అర్బన్**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ డిమాండ్ చేశారు.జగిత్యాల పట్టణంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణ జనరల్ బాడీ సమావేశం కె.పావని అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వ సంఘిక సంక్షేమ పథకాలు పొందటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళ కోసం ప్రవేశ పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ ల హామీలను అమలు చేయటం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమం కోసం ఎన్నో నిధులు కేటాయిస్తున్నామని మాట్లాడే మాటలు ఒక భూటకం అని ఆరోపించారు. ఉపాధి హామీ, మహిళా పొదుపు స్వశక్తి సంఘాల్లో కోట్ల అవినీతి అక్రమాలు జరుగుతున్నాయన్నారు. మహిళలు తమ కష్టార్జితాన్ని నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఈ సంఘటన పై స్పందించకపోవటం మహిళల ఆత్మ గౌరవానికి భంగం కలిగిస్తుందన్నారు. ఇప్పటి వరకు సామాన్య మహిళలకు ప్రభుత్వాలు ఏం ప్రయోజనాలు చేసిందో చెప్పాలని ఆమె ప్రశ్నించారు.ఒక వైపు ఆదాయం లేక సామాన్య మహిళలు కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితి ఉంటే మరో వైపు నిత్యావసర సరుకులు కూరగాయల ధరలు పెంచి ప్రజలకు మోయలేని భారాన్ని పెట్టిందన్నారు. రేషన్ షాప్ ల ద్వారా సగం ధరలకే నిత్యసరసరుకులు, కూరగాయలు అందించి ఆదుకోవాలన్నారు. నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇలాగే కొనసాగితే ఐద్వ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మహిళ లందరూ సంఘటితంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. డిమాండ్స్‌ని పరిగణలోకి తీసుకొని సమస్యలు పరిష్కరించక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆర్ లత, పద్మ, శిరీశ, పోసవ్వ, అనిత, బుజ్జవ్వ, ఎల్లవ్వ, పోసవ్వలు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన కృష్ణారావు

**సూర్య కోరుట్ల టౌన్**



పట్టణానికి చెందిన గోడికె మేఘరాజ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం మేఘరాజ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు. జువ్వాడి కృష్ణారావు వెంట మున్సిపల్ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, కటకం దివాకర్, వీరబత్తిని దశరథం,న్యాంతబాద్ రాకేష్ ఉన్నారు.

### సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలానికి చెందిన 12 మందికి మంజూరైన 4 లక్షల 19 వేల సిఎం సహాయ నిధి చెక్కులను, 5 గురికి కల్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 5 లక్షల రూపాయల విలువగల చెక్కులను ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం లో శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు, పాక్స్ చైర్మన్ నరసింహా రెడ్డి,మండల,గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

### ఘనంగా కాక జయంతి వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్**



కాకా జీవితం నేటి తరానికి ఆదర్శమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా వెంకటస్వామి ఫోటోకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,కొంతం రాజం,చిట్యాల లక్ష్మీనారాయణ, కటకం దివాకర్,దశరథం,మేకల నర్సయ్య,ఎండి రిజ్వాన్ పాల్గొన్నారు.

### ఘనంగా వెంకటస్వామి జయంతి

**సూర్య గొల్లపల్లి**



వ్యవసాయ మార్కెట్ కమిటీ గొల్లపల్లి కార్యాలయంలో స్వర్గీయ జి. వెంకటస్వామి జయంతి వేడుకలు భీమా సంతోష్ చైర్మన్ అధ్యర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురపాటి రాజిరెడ్డి వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు కొక్కుల జలంధర్, నక్క రాజయ్య, చాడ సతయ్య,కట్ల లక్ష్మన్ రావు, ఎండి ఫైజోద్దీన్ కార్యదర్శి, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

### దుర్గా మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండల కేంద్రంలో నవ దుర్గ సేవా సమితి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన దుర్గా మాతను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట కేడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు, మండల ,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గల్ఫ్ బాధితుల సమస్యలపై స్పందించిన సీఎం

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల నియోజకవర్గంలోని గల్ఫ్ బాధితుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ని ఎస్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, గల్ఫ్ జేఏసీ నాయకుడు చిన్నమనేని శ్రీనివాసరావు తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలోని గల్ఫ్ బాధితుడు నాందేడ్ రాథోడ్ని శనివారంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు తీసుకువెళ్లి గల్ఫ్ బాధితులు తెలంగాణ రాష్ట్రంలోనే కోరుట్ల నియోజకవర్గంలో గల్ఫ్ బాధితుల సంఖ్య తో పాటు వలసలు అధికంగా ఉన్నాయని దానికి గల కారణాలను ముఖ్యమంత్రికి శ్రీనివాసరావు వివరించగా వారి యొక్క సమస్యలను తీర్చడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నదని ఈ విషయమై సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

### మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కొలకాని సత్యం

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని తిర్మలపూర్ గ్రామంలో ఇటీవల ఆరెపల్లి రాజయ్య అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబాన్ని కొలకాని సత్యం పరామర్శించారు. మృతుడి కుటుంబానికి 25 కేజీల బియ్యం, ఒక వెయ్యి రూపాయల నగదు ను అందజేశారు. కుటుంబ సభ్యులు సత్యంకు కృతజ్ఞులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరేందర్, సింగిల్ విండో డైరెక్టర్ కుమ్మరి సంఘం అధ్యక్షులు రవీందర్,మనోజ్ కుమార్, ఆరేపల్లి శంకర్, ఆరేపల్లి రాములు, ఆరేపల్లి నరసయ్య, జైనపురం సత్యం, భూమి అంజయ్య, పాల్గొన్నారు.

### అలరించిన ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సూర్య-కోరుట్ల**



పట్టణంలోని రామకృష్ణ జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలల ఆధ్వర్యంలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ ,డైరెక్టర్లు హరిప్రియ అంజయ్య గౌడ్ ,ప్రిన్సిపాల్లు సకినాల రాజు, బెజ్జారపు ప్రవీణ్ కుమార్,ఉపన్యాసకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో.....**

పట్టణంలోని శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ లక్ష్మీ భవాని ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపల్ పోతనీ నవీన్ కుమార్, డైరెక్టర్ కొత్త రాజు, సీనియర్ ఉపన్యాసకులు బట్టు హరికృష్ణ, లావణ్య, భాగ్యలక్ష్మి, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

### నేడు పట్టణంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**సూర్య-కోరుట్ల**

కోరుట్ల పట్టణంలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి రెండు గంటల వరకు ఆనంద నగర్, నక్కలగుట్ట ప్రాంతాలలో అలాగే మాదాపూర్ కాలనీలోమధ్యాహ్నం రెండు గంటల నుండి 6 గంటల వరకు విద్యుత్ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు కోరుట్ల పట్టణ ట్రాన్స్కో ఏ ఈతెలిపారు. ఇట్టి అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

ఆదివారం 6 అక్టోబర్ 2024




# పేదల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - రైతు రుణమాఫీపై మొసలి కన్నీరు కారుస్తున్న బిఆర్ఎస్ నాయకులు
## - కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులదే చేతివాటం
## - కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

తెలంగాణ రాష్ట్రంలో నిరు పేదల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 52 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రూ 52,06,032 రూపాయల విలువగల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న వ్యక్తి గౌరవ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేస్తున్న తరుణంలో తట్టుకోలేని ప్రతి పక్షాలు ప్రేలాడుతున్నాయి అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోనీ ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతు రుణమాఫీ చేయడం పట్ల ఓర్వలేని



బిఆర్ఎస్ పార్టీ నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారని దుయ్యబట్టారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులే ముందుగా మిల్లర్లకు సమాచారం అందించి అనంతరం రైతులను మిల్లుల వద్దకు పంపించి తరుగు నాసిరకం పేరిట కటింగ్ చేయించి రైతులను నట్టేట ముంచుతున్నారని ఆరోపిస్తూ వారి వద్ద రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. స్థానిక నాయకులు కొనుగోలు కేంద్రాల్లో పర్యటించి వరి ధాన్యంలో రైతులకు కటింగ్ లేకుండా కాంటాలు చేయించి సహకరించాలన్నారు. నిర్వాహకులు రైతులకు ఎటువంటి ఇబ్బందులు కల్పించిన తీవ్ర పరిణామాలు ఉంటాయని పేర్కొన్నారు. దసరా పండుగ తర్వాత ఇంటి స్థలం ఉన్న ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. వానాకాలం పంటకు ప్రభుత్వం సన్న వడ్లకు రూ 500 బోనస్ అందజేస్తామన్నారు. మరో 15 రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాల్వ శ్రీరాంపూర్ తహసీల్దార్ ఎండి వకీల్, డిప్యూటీ తహసీల్దార్ గర్రెపల్లి శంకర్, ఎంపీడీఓ రామ్మోహన చారి, ఎంపీఓ గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గాజన వేన సదయ్య, డొంకెన మొగిలి,బాలె సమ్మయ్య,తులా మనోహర్ రావు, బంగారు రమేష్, మాదాసు సతీష్, పోషాల సదానందం గౌడ్, పోన్నమనేని దేవేందర్ రావు, అల్లం దేవేందర్, ఎండి ఖలీమ్,అటికం శంకర్ గౌడ్,పొట్యాలముండయ్య, అరెల్లి రమేష్, రామిడి తిరుపతిరెడ్డి, సబ్బని రాజమల్లు, కొండిల్ల ప్రశాంత్, ఏనగంటి రవి,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ పంటపై రైతులు దృష్టి సారించాలి

## - ఈ పంటకు రాయితీలు ఎక్కువ - మొదట దరఖాస్తు చేసుకున్న వారికే ప్రాధాన్యత
## - జిల్లా అగ్రికల్చర్ ఆదిరెడ్డి, హార్టికల్చర్ జగన్మోహన్ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆయిల్ పామ్ పంటకు మంచి ధరల నేపథ్యంలో రాష్ట్రంలో చాలా మంది రైతులు పామాయిల్ సాగు వైపు మొగ్గు చూపుతున్నారని పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చాట్ల జగన్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామంలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించగా,వీరిద్దరూ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులు కేవలం వరి,పత్తి పంటల మీదనే ఆధారపడకుండా అధిక లాభాలు కలిగే ఆయిల్ ఫామ్ సాగు పై దృష్టి పెట్టాలని అన్నారు. ఆయిల్ పామ్ పంటలో కోతులు, అడవి పందులు,ఇతర జంతువులు వల్ల పంటకు నష్టం ఉండదన్నారు. ఈ పంటలో పత్తి, మిరప, శనగ, ఆముదం, ప్రొద్దుతిరుగుడు, మొక్కజొన్న నువ్వులు పప్పు ధాన్యాలు



కూరగాయలు, తీగజాతి కూరగాయలు అంతర పంట సాగు చేయవచ్చునని రైతులకు తెలిపారు. ఆయిల్ పామ్ సాగు కొరకు మొక్కలపై 90% రాయితీ, డ్రిప్పు పరికరాలపై 80% రాయితీ, అంతర పంటల సాగు కొరకు రూ. 4500/- ప్రతి ఏడాది ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్స్ జిరాక్స్ ప్రతులతో రైతు వేదికలలో అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మొదట దరఖాస్తు చేసుకున్న వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆయిల్ పామ్ పంట సాగుకై రైతులు ముందుకు రావాలని కోరారు. ఆయిల్ పామ్ పంట సాగు చేసిన రైతులను, సాగు ముందుకు వచ్చిన రైతులను అధికారులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు మడికొండ శ్రీనాథ్, ఉద్యానవన శాఖ అధికారి అందుర్తి జ్యోతి, తిరుమల ఆయిల్ ఇండస్ట్రీస్ గ్రూప్ సీఈఓ కేశు కళ్యాణ్, మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్,ఏఈఓలు శశిధర్, రాజకుమార్, యోజన,రైతులు బొడ్డు మొగిలి, బోడకుంట శంకరయ్య, అందుగుల మల్లేష్, గోండ్రా చందర్, బొడ్డు రాయమల్లు, మేడం బాబు, బోడకొండ సత్తయ్య, మాచర్ల శ్రీనివాస్, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన భూషణ వేణ లక్ష్మణ్ ఇటీవల నోటి క్యాన్సర్‌తో మృతి చెందాడు. కాగా తన స్నేహితులు శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతుడు లక్ష్మణ్ పదవ తరగతి మిత్ర బృందం తలో కొంత పోగుచేసి రూ 25 వేలు లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధిత స్నేహితుడు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన స్నేహితుల బృందాన్ని పలువురు అభినందించారు.

# జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

**సూర్య-పెద్దపల్లి రూరల్**




రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు నోబెల్ హైస్కూల్ విద్యార్థి ఎంపిక అక్టోబర్ 2 తేదీన జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను జడ్పీహెచ్ పాఠశాల ఎన్. టి.పి.సి మైదానంలో నిర్వహించగా అస్మిత్ కుమార్ నోబెల్ హై స్కూల్ విద్యార్థి 600 మీటర్ల పరుగు పందెంలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. ఈనెల 7వ తేదీన హనుమకొండ లో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనబోతున్న విద్యార్థినికి పాఠశాల కరస్పాండెంట్ మోహన్ రాజా, ప్రిన్సిపాల్ ప్రణీత, పిఈ టి ఈర్ల సురేష్, రమేష్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# సింగరేణిలో పనిచేస్తున్న సులభ కార్మికులకు లాభాల్లో వాటా ఇవ్వాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే సులభ కార్మికులకు లాభాల్లో వాటా ఇవ్వాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో ఆర్జీ-2 జీఎం ఎల్.వి.సూర్యనారాయణ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్ టి యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా సుమారు 200 పైగా సులభ కాంప్లెక్స్ లు ఉన్నాయని, వాటిలో 200 మంది కాంట్రాక్టు కార్మికులు అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నారని, వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు అందరికీ లాభాల వాటా ఇస్తున్నట్టుగానే సులబ్ కార్మికులకు కూడా లాభాల వాటా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ అధ్యక్షురాలు డి.బుచ్చమ్మ, డివిజన్ నాయకురాలు ఎస్.లలిత, ఏ.రమేష్, కె.వెంకటమ్మ ,ఎస్. మల్లేష్, పాల్గొన్నారు.

# ఘనంగా కాకా జయంతి వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం ముందు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కడార్ల శ్రీనివాస్ ఆద్వర్యంలో గడ్డం వెంకటస్వామి కాకా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాకా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రాల రాజు చౌదరి గౌడ్, ఓదేల శ్రీనివాస్, కిర్తి రాజయ్య, గుమ్మడి ప్రసాద్, బొడ్డుపెల్లి అశోక్, కనుకుంట్ల సదానందం, మల్లన్న, సురేష్, సతీష్, రొడ్డ రాంమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ గత ప్రభు త్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా, రాకుంటే మళ్ళీ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో వచ్చేలా చేయించి చెక్కు ను శ్రీనివాస్‌కి మాజీ జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు అందజేయడం జరిగింది. దీనికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబుకి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బర్ల శివ పాల్గొన్నారు.

# మంథని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాక వెంకటస్వామి జయంతి వేడుకలు

**సూర్య మంథని**



కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి “కాక’ జయంతి వేడుకలను మంథని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదే శాల మేరకు మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిలీ ప్రసాద్, పట్టణ శాఖ అధ్యక్షుడు పోలు శివ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో “కాక’చిత్రపటానికి పూల మాలలు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమా, పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ కేంద్ర మంత్రి కాకా జయంతి వేడుకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ కాకా వెంకట స్వామి జయంతి సందర్భంగా మండలంలోని అందుగులపల్లిలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# డిసిసి కార్యాలయంలో ఘనంగా గడ్డం వెంకటస్వామి (కాక) జయంతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మాజీ కేంద్రమంత్రివర్యులు, మాజీ సిడబ్ల్యూ సి మెంబర్ గడ్డం వెంకటస్వామి కాక జయంతిని పరిష్కరించుకొని శనివారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్, పిసిసి ఎస్.సి. సెల్ సీనియర్ కన్వీనర్ వెన్న రాజమల్లయ్య హాజరై వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాలుగు సార్లు పెద్దపెల్లి నుండి మూడుసార్లు సిద్దిపేట నుండి లోక్‌సభకు ఎన్నికై ఎన్నో అత్యున్నత పదవులు అలంకరించి, ముఖ్యంగా కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా గోదావరి రామగుండం ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగా తీర్చి దిద్దడానికి కృషి చేసి కార్మిక



బాంధవులుగా పేరుగాంచిన కాకా గారు, దేశ వ్యాప్తంగా కార్మిక రంగంలో ఎన్నో విప్లవత్మక మార్పులు ప్రణాళికలు తీసుకువచ్చి నాటి మంత్రివర్గంలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న రాజకీయ అనుభవ శాలి. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన గడ్డం వెంకట స్వామి ఆశయాల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులుగా మేమంతా కంకణబద్ధులమై పని చేస్తామని వారిని స్మరించుకుంటూ నేడు ఘన నివాళులు అర్పించడం జరిగిందని అన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు అర్ష మల్లేశం గారి ఆధ్వర్యంలో నగరంలోని కారా?నా గడ్డ వృద్ధులు వికలాంగుల ఆశ్రమంలో గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావణ నాయక్, గడ్డం విలాస్ రెడ్డి, సలీముద్దీన్, ములకల ప్రవీణ్, చాడాగొండ బుచ్చిరెడ్డి, ఆకుల ప్రకాష్, సరిల్లా ప్రసాద్, వంగల విద్యాసాగర్, ముక్క భాస్కర్, మెతుకు కాంతయ్య, పర్వత మల్లేశం, దామోదర్, నేతి కుంట యాదయ్య, మూల జైపాల్, నాగుల సతీష్, ఆకుల నరసయ్య, మహమ్మద్ చాంద్, మాదాసు శ్రీనివాస్, కుంభాల రాజకుమార్, జోన్నల రమేష్, బత్తుల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## దసరా సెలవుల్లో పాఠశాలలు నిర్వహిస్తే చర్యలు

**- ఎంఈవో శ్రీనివాస్**

**సూర్య, హుజురాబాద్**



బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకొని ప్రభుత్వం విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించిందని, సెలవుల్లో పాఠశాలలు నిర్వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం పాఠశాలలకు మొదటి విడత దసరా సెలవులను ఈనెల 2 నుండి 14వ తేదీ వరకు ప్రకటించారని, తిరిగి విద్యాసంస్థలు ఈనెల 15వ తేదీన పునః ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించి సెలవులలో నడుపుతున్న పాఠశాలలపై నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు.

## కమీషనరేట్ కార్యాలయంలో కాకాకు నివాళులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ ఎ. లక్ష్మీనారాయణ, దివంగత మాజీ కేంద్ర మంత్రి శ్రీ జి. వెంకటస్వామి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రభుత్వం ఆయన జయంతిని రాష్ట్ర స్థాయి వేడుకగా నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో శనివారంనాడు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ (సంక్షేమం) శ్రీధర్ రెడ్డి తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చొప్పదండి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షునిగా సిపెల్లి నరేష్

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగా సిపెల్లి నరేష్ నీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ ఆధ్వర్యంలో ఎన్నిక చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ హక్కులను కాపాడడంలో, అభివృద్ధి సాధించడంలో నా వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే ఆర్నకొండ గ్రామ అధ్యక్షుడిగా మోదుంపెల్లి సంపత్ , ఉపాధ్యక్షులుగా గద్దపాక అనిల్, ప్రధాన కార్యదర్శిగా చిలుముల మహేష్, కార్యదర్శులుగా మోదంపల్లి శేఖర్, ఉదయ్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంజి బాబు, ఎమ్ఎస్పీ ప్రెసిడెంట్ కొత్తూరు రాజన్న , రామడుగు ప్రెసిడెంట్ చిలుముల లక్ష్మణ్ , ఎంఎస్పి డిస్టిక్ జనరల్ సెక్రెటరీ తడగొండ శంకర్ పాల్గొన్నారు.

## కొత్తపల్లి లో బతుకమ్మ సంబరాలు

**సూర్య కొత్తపల్లి**



కొత్తపెల్లి మున్సిపల్ పట్టణ కేంద్రంలో పెంటి రాజమౌళి ఇంటి వద్ద బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలా అంటూ పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హుజురాబాద్ సబ్ జైలు తనిఖీ చేసిన న్యాయమూర్తులు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని సబ్ జైలును శనివారం కోర్టు న్యాయమూర్తులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖైదీలకు అధికారులు చేస్తున్న సౌకర్యాల గురించి, వారికి అందుతున్న సౌకర్యాల విషయాలపై వారు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి డి. వెంకటేష్, లీగల్ అథారిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ హుజురాబాద్ చైర్మన్, న్యాయమూర్తులు పాలడుగు అలేఖ్య, జి. స్వాతి, సబ్ జైలు అధికారులు దేవేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూడో రోజు అన్నపూర్ణా దేవిగా అలంకారం

**సూర్య, వీణవంక**



నవరాత్రుల్లో ప్రత్యేకంగా నవదుర్గలను పూజిస్తారు. ముఖ్యంగా 9 రోజులపాటు దేశవ్యాప్తంగా అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తారు. అయితే, నవరాత్రుల్లో మూడో రోజు అమ్మవారి అలంకరణ అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిస్తుంది. ఈ సందర్భంగా వీణవంక మండల కేంద్రంలో కురుమవాడలో



నెలకొన్నటువంటి దుర్గామాత మండపం వద్ద మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని కమిటీ యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పెరటి తోటల కోసం కూరగాయల విత్తనాలు పంపిణీ

**సూర్య, చొప్పదండి**



ఫాతిమానగర్ అభిరేషన్ సోసైటీ ఆధ్వర్యంలో చొప్పదండి మండలంలోని మంగళపల్లె, భూపాలపట్నం, రెవెల్లె, చొప్పదండి గ్రామాలకు చెందిన 100 మంది మహిళా రైతులకు 5 రకాల కూరగాయలు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న డివిజనల్ ఉద్యానవన శాఖ అధికారి రోహిత్ మాట్లాడుతూ సేంద్రియ పద్దతిలో పెరటి తోటలో కూరగాయలు పండించినట్లయితే ఆరోగ్యాలు బాగుంటాయన్నారు. తద్వారా రోగాల బారిన పడకుండా ఉంటుందని తెలిపారు. మాజీ జడ్పిటిసి మాచర్ల సౌజన్య మాట్లాడుతూ సేవా సంస్థల సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిస్టర్ ప్రీతి,కోఆర్డినేటర్ సిస్టర్ దీప్తి,మర్రి మల్లేషం, శ్రీనివాస్ రెడ్డి, వేళంకిని, రూప స్రవంతి, మౌనిక, రమేష్ పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలపై విచారణకు ఆదేశించిన లోకాయుక్త

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పక్కన, మండలంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ కట్టడాలపై అధికారులు విచారణకు హాజరు కావాలని లోకాయుక్త ఆదేశించింది. హుజురాబాద్ ప్రాంతంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై యూత్ కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించకపోవడంతో లోకాయుక్తకు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణ శివారులో ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా తమ ఇష్టానుసారంగా అక్రమ కట్టడాలు నిర్మిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని సంబంధిత శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ వాటిపై చర్యలు తీసుకోకుండా నోటీసుల పేరిట కాలయాపన చేశారని అన్నారు. ఇట్టి విషయమై ప్రజావాణిలో సైతం ఫిర్యాదు చేయగా స్పందన కరువైందని, అందుకే న్యాయపోరాటం చేయడానికి సిద్ధమై లోకాయుక్తలో ఫిర్యాదు చేసినట్టు ఆయన తెలిపారు. లోకాయుక్త లో చేసిన ఫిర్యాదుకు స్పందించిన లోకాయుక్త అధికారులు నవంబర్ 8 తేదీన జిల్లా అధికారులకు నోటీసులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఫిర్యాదుకు స్పందించిన లోకాయుక్తకు, రిజిస్ట్రార్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## బతుకమ్మ సంబురాలు వీడియో పాట విడుదల

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ, సూపధా క్రియేషన్స్ నిర్వహణలో రూపొందించబడ్డ బతుకమ్మ సంబురాలు వీడియో పాటను సాంస్కృతిక, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి వాణి ప్రసాద్ తన ఛాంబర్‌లో శనివారం విడుదల చేశారు. ఈ పాట చిత్రణ బాగుందని మెచ్చుకున్నారు. పాటను గాయని శృతి ఆలపించగా, సాహిత్యం డా తంగిళ్ల శ్రీదేవి రెడ్డి, సంగీతం ఎం.ఎం. శ్రీలేఖ సమకూర్చగా, నాగదుర్గ, వీణా, స్వాతి బృందం ఎంతో చక్కగా ఈ పాటలో అభినయించారని సాంస్కృతిక శాఖ సంచాలకుడు డా మామిడి హరికృష్ణ మెచ్చుకున్నారు. సీనియర్ జర్నలిస్ట్ పొన్నం రవిచంద్ర, డైరెక్టర్ చేతన్, డీవోపీ సమకూర్చిన తిరుపతి, రచయిత్రి అయినంపూడి శ్రీలక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## జపాన్ టూర్‌కు జవహర్ నవోదయ విదాలయ విద్యార్థి ఎంపిక

**సూర్య, చొప్పదండి**



కేంద్ర ప్రభుత్వ అదినంలో నడుస్తున్న జవహర్ నవోదయ విద్యాలయం చొప్పదండిలో 12వ తరగతి విద్యనభ్యసిస్తున్న గ్రామీణ ప్రాంత విద్యార్థి మాస్టర్ పి. రిత్విక్ రెడ్డి జపాన్‌లో జరుగుతున్న సకుర సైన్స్-ప్రోజెక్టుకు ఎంపిక అయినట్టు ప్రిన్సిపాల్ మంగతాయారు తెలిపారు. ఈ ప్రాజెక్టు దేశ వ్యాప్తంగా 660 నవోదయ విద్యాలయలు ఉండగా అందులో 20 మంది విద్యార్థులు పూర్తిగా మెరిటోరియస్ బేస్ మీద ఎంపిక అయినట్లు తెలిపారు. దీనికి కృషి చేసిన ఉపాద్యాయులను, తల్లి తండ్రులను ప్రిన్సిపాల్ పి.మంగతాయారు ప్రసంశిసించారు. ఈ కార్యక్రమము జపాన్లోని వివిద ప్రాంతాలలో 18 అక్టోబర్ నుండి 26 అక్టోబర్ 2024 వరకు కార్య క్రమములు నిర్వహిచబడుతాయని తెలిపారు. ఈ టూరులో వారం రోజుల పాటు అనేక యూనివర్సిటీలు, విద్యాలయాలు, నూతన పరిజ్ఞాన పరిశోదన కేంద్రాలు సందర్శించి వారితో ముచ్చటించనున్నారని వివరించారు. ఈ అవకాశం రావడం విద్యాలయంమునకు ఒక వరం లాంటిదని ఇన్ని విజయాలు సాధించటానికి దిశ నిర్దేశము చేసిన విద్యాలయ చైర్మన్ జిల్లా మెజిస్ట్రేట్ పమేళ సత్పతికి ప్రిన్సిపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతికాకుందే వీటి అన్నింటికి సహాయ సహకారాలు అందించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్.వి.జె.సి బాలికల కలశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య కరీంనగర్ టౌన్**



నగరంలోని శ్రీ వేంకటేశ్వర బాలికల జూనియర్ కలశాలలో బతుకమ్మ సంబరాలను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగ చైర్మన్ మహిపాల్ రెడ్డి, దర్శకులు వరప్రసాద్, రాం రెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోషరెడ్డి బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు. తధుపరి విద్యార్థులందరు సంప్రదాయ దుస్తులు ధరించి వివిధ రకాల పువ్వులతో పేర్చిన బతుకమ్మలను కలశాల ప్రాంగణంలో పెట్టి ఉపాధ్యాయులు, విద్యార్థులు బతుకమ్మ పాటలు ఆటలతో అహ్లాదకరమైన వాతవరణాన్ని నెలకొల్పారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థులకి వారి తల్లితండ్రులకి ఉపాధ్యాయులకి ముందుగా బతుకమ్మా శుభకాంక్షలు తెలియజేసారు.

# గోశాల నిర్వహణ పనితీరుపై విచారణ జరపాలి

## - కోడెల మృతిచెందడంపై బీజేపి ఆధ్వర్యంలో ఆందోళన
## - బీజేపీ పట్టణాధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో గత రెండు మూడు రోజులుగా రాజన్నకు భక్తులు సమర్పించిన కోడెల మృత్యువాత పడటం పట్ల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా దేవాలయం విషయంలో అనేక రకమైన హామీలు ఇచ్చి గత నాలుగు నెలల క్రిందట ప్రభుత్వ పెద్దలు గోశాలను సుందరంగా తీర్చిదిద్దుతామని లక్షల రూపాయలు వెచ్చించి పూర్తిస్థాయిలో డ్రైనేజీ, షెడ్లు ఏర్పాటు చేసి సుందరీకరణ చేస్తామని చెప్పి మీడియా ముఖంగా తెలపడం జరిగిందని గుర్తు చేశారు. కనీసం తట్టడు మన్ను ఎత్తని పరిస్థితులలో గోశాల నిర్వహణ కొనసాగుతోందని, వందల సంఖ్యలో గోవులు ఉన్నప్పుడు అధికమైన ఒత్తిడి కారణంగా కోడెలు మృత్యువాత పడ్డాయని చెప్పి తప్పించుకున్న అధికారులు మరి నేడు పదుల సంఖ్యలో ఉన్న కూడా కోడెల మరణించడం పట్ల మౌనం



దాల్చుతున్నారన్నారు. గతంలో డిమాండ్ చేసినట్టు పూర్తిస్థాయి వెటర్నరీ డాక్టర్ లేకపోవడం, పూర్తిస్థాయి సిబ్బంది లేకపోవడం, సరైన దాన లేకపోవడం, పచ్చి గడ్డి నిర్వహణ లోపం, కోడెలపట్ల అపరిశుభ్ర వాతావరణం వల్ల కోడలు మృత్యువాత పడుతున్నట్లు గమనించడం జరిగిందన్నారు. కోట్లాది రూపాయలు కోడెల ద్వారా ఆదాయం సమకూర్చుకుంటున్నటువంటి రాష్ట్ర దేవాదాయ శాఖ భక్తులు ప్రీతిపాత్రంగా స్వామి వారికి సమర్పించిన కోడెల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి వెంటనే శుభ్రమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసి గోశాల షిఫ్లను నిర్మించి, సరైన డ్రైనేజీ వ్యవస్థని, తాగునీటి వ్యవస్థని, గోవులకు మెరుగైన వైద్యాన్ని పౌష్టికాహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. గోశాల నిర్వహణలో ప్రైవేట్ ఏజెన్సీ అయినా సురక్ష కానీ శాన్వి కంపెనీల పనితీరుపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం దేవాలయ అధికారులు తగు సూచన, సలహాలతో రెండు మూడు రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. పది రోజుల్లో ఏర్పాట్లు పూర్తికానట్టయితే పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ పక్షాన ఆందోళన కార్యక్రమాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, ఎన్నింటి హనుమాన్లు, అక్క పెల్లి వివేక్ రెడ్డి, రేగుల రాజ్ కుమార్, నామాల శేఖర్, మెరుగు లక్ష్మణ్, కోరెపు నరేష్, మామిళ్ళ లక్ష్మీరాజం, సగ్గు రాహుల్, రేగుల శ్రీకాంత్, మైలారం శ్రీనివాస్, అన్నం నరసయ్య, నాగుల మోక్షిత్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండుగకు పస్తులే

## - మూడు నెలలుగా అందని వేతనాలు
## - ఆర్థిక ఇబ్బందుల్లో పంచాయతీ కార్మికులు

**సూర్య కోనరావుపేట**

స్వచ్ఛభారత్, స్వచ్ఛ తెలంగాణ పేరుతో ప్రభుత్వాలు పంచాయతీ కార్మికులతో పల్లెలను పరిశుభ్రంగా ఉంచేందుకు అన్ని రకాల పనులను చేయించుకుంటున్నారు. కానీ వారికి నెలకు అందాల్సిన వేతనాలు ప్రతినెలా అందకపోవడంతో పంచాయతీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మండల వ్యాప్తంగా 120 పై చిలుకు కార్మికులు 28 గ్రామపంచాయతీలలో పనిచేస్తుండగా, ఇటీవల కాలంలో 10 మంది నూతనంగా విధుల్లో చేరారు. మొత్తంగా 130 కార్మికులు గ్రామాలలో పంచాయతీ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. కాగా వీరికి అందాల్సిన వేతనాలు మూడు నెలలు అందకపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పండుగ పూట పస్తులే అని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దసరా పండుగను దక్షిణ భారతదేశంలో ఘనంగా నిర్వహించుకుంటారు. నూతన వస్త్రాలను ధరించి పెద్ద ఎత్తున పండుగ నిర్వహించుకుంటారు. గ్రామపంచాయతీ కార్మికులు ఇంటి సామాగ్రి తమ కుటుంబ సభ్యులకు దుస్తులు కొనుగోలు చేయడానికి నెలసరివేతనాలు అందకపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కాగా సిఐటియూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, కలెక్టరు వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైనా




ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు అందించాలని పంచాయతీ కార్మికులు కోరుతున్నారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 160.13 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. తక్షణమే ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలి.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణం 36 వార్డ్ కౌన్సిలర్ కల్లూరి రాజు ఆధ్వర్యంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను వెంకంపేటకు చెందిన సిరిపురం లావణ్య-రవి, గాజుల నరహరి /బుచ్చయ్యలకు 50,000/- రూపాయల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం లాంటిదని,పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని అన్నారు.లబ్ధిదారులు మాట్లాడుతూ సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు,కౌన్సిలర్ కల్లూరి రాజు లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్,కొక్కుల నర్సయ్య,అడిగొప్పుల దేవదాస్,కోడూరి మల్లేశం,బొల్లి అంబదాస్, జగిత్యాల మల్లేశం,గోక లక్ష్మిరాజాం,గోక అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మండల మాల మహానాడు నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య బోయినపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులు రాగుల రాములు, నాలుక సత్యం, రోడ్డ రామచంద్రం, దోసల చంద్రం, బోయినపల్లి మండల నాయకులు బొలుమల శంకర్, జంగం అంజయ్య ఆధ్వర్యంలో బోయినపల్లి మండల మాల మహానాడు నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు రాకం రాజేష్, ఉపాధ్యక్షులు కాడే భాస్కర్, ఇడుగు నరేష్, కోశాధికారి దాసరి బాబు, సంయుక్త కార్యదర్శి మండల నరేష్, ఎర్ర రవి, నిమ్మల సాగర్, యదా ప్రేమ్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఈసారి రాజారామ్ ,వేల్పుల బాబు ,రాకం అనిల్,రాకం మహేందర్,సోషల్ మీడియా ఇంచార్జ్ బిట్ల ప్రవీణ్ కుమార్, ఎన్నికయ్యారు. బోయిన్పల్లి మండల మాల మహానాడు సభ్యుల ద్వారా నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## రాజన్న ట్రస్టుకు రిటైర్డ్ ఏఈవో లక్ష విరాళం

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయ నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రిటైర్డ్ ఏఈవో పంపరి దేవయ్య రూ.లక్ష రూపాయల చెక్కును కె.వినోద్ రెడ్డికి భక్తి భావంతో అందజేశారు. ముందుగా కుటుంబ సమేతంగా స్వామి వారి దర్శించుకుని సేవలో తరించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులతో కలిసి బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ శరత్ కుమార్ మాట్లాడుతూ పూలను పూజిస్తూ, మహిళలు పాడే బతుకమ్మ పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తిలాంటివి స్పష్టంగా కనబడతాయని, అలాగే తెలంగాణ సంస్కృతిని తెలిపే ఈ పండుగను తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వి అంజయ్య, అధ్యాపకులు శేఖర్, మహేందర్, జయ భరత్ రెడ్డి, గోపి, మహేందర్ రెడ్డి,సంతోష్, రవీందర్, దేవయ్య, అశోక్, శ్రీనివాసరావు, మంగమ్మ, లత, అరుణ, స్వప్న, జ్యోతి, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ అధ్యక్షుడికి సన్మానం

**సూర్య బోయినపల్లి**



వేములవాడ మండల డివిజన్ ఆటో యూనియన్ అధ్యక్షునిగా భారీ మెజార్టీతో గెలుపొందిన చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ కి సన్మానం చేసిన తడగొండ ఆటో యూనియన్ అధ్యక్షుడు కొండ శంకరయ్య. ఆయన తో పాటు ఆటో కార్మికులు మండల నరేష్, ఎడపల్లి భూమేష్,కట్ట శేఖర్, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆటో యూనియన్ నాయకులు షేక్ సాబీర్, బొడిగె నరసన్న, మరిపెల్లి రాజు, సయ్యద్, అన్వర్, సందల మహేష్, నల్గొండ రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య రుద్రంగి**



మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బతుకమ్మ పండుగ సంబరాలను శనివారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. తెలంగాణ మహిళా సోదరి మనులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, పాఠశాల డైరెక్టర్లు తిపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## దుర్గామాత మండపాల్లో కుంకుమ పూజలు

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని దుర్గామాత గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. శనివారం దుర్గామాత మండపాల్లో కుంకుమ పూజలు నిర్వహించగా మహిళలు భక్తి శ్రద్ధతో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



# అక్రమ నిర్మాణాలపై పట్టింపేది..

## - మెట్‌పల్లి మున్సిపల్‌లో అడుగడుగునా అక్రమ నిర్మాణాలే

**సూర్య మెట్‌పల్లి:-**



మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలను అధికారులు పట్టించుకోవడం లేదు. అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఫిర్యాదు చేసినా పట్టించుకునే పరిస్థితి లేకపోవడంపై జనాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పేద మధ్య తరగతి వారు నిర్మాణం చేపడితే హుటాహుటిన పనులు నిలిపివేసే అధికారులు. బడా బాబుల జోలికి పోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**దర్జాగా కడుతున్నారు..**

మెట్‌పల్లి మున్సిపల్ లో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. పట్టణంలోని 6,7వ వార్డులు బీడీ కాలని,హనుమాన్ నగర్, 8వ వార్డు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ రోడ్,13వ వార్డు బాలకిషన్ నగర్, 20వ వార్డు దుబ్బావాడలో 30 ఫీట్ల రోడ్ ను కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారు. 13వ వార్డు బాలకిషన్ నగర్ లో మురుగు కాలువను ఆక్రమించి నిర్మాణం చేపట్టగా వర్ష కాలంలో భారీ వర్షాలు కురవడంతో మురుగు కాలువ నిండి ఇండ్లలోకి నీళ్లు వస్తున్నాయని స్థానికులు ఆ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కోరిన ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని కాలనీవాసులు అంటున్నారు. 20 వార్డు దుబ్బావాడలో ఓ వ్యక్తి సెట్ బ్యాక్ రెండు వైపులా వదిలి పెట్టకుండా మురుగు కాలువను ఆక్రమించి మూడంతస్తుల భవనం నిర్మిస్తున్న, 8వ వార్డులో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ గల్లీలో ఓ వ్యక్తి మున్సిపల్ రోడ్ కు అతి దగ్గరగా సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణం చేపడు తున్న. ఓ మేస్త్రి రెండు రోడ్లను కబ్జా చేసి రెండు భవనాలు నిర్మిస్తున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలో వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నప్పటికీ వాటిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనకాడడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**..కానరాని టౌన్ ప్లానింగ్ అధికారులు..**

మెట్‌పల్లి మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నా కమిషనర్ ఆధీనంలో ఉండే టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు పట్టించుకోకపోవడం అనేక సందేహాలకు ఊతమిస్తుంది. సామాన్యుల వద్ద ముక్కు పిండి పన్నులు వసూలు చేసే అధికారులు అక్రమ నిర్మాణాలను ఉపేక్షించడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో టి పి ఎస్ పోస్ట్ ఖాళీగా ఉండగా టిపిఓ మూడు రోజులు ఇక్కడి మున్సిపల్ లో మరో మూడు రోజులు వేరే చోట విధులు నిర్వహిస్తాడు. టిపిఓ విధులకు హాజరైన మూడు రోజులు అక్రమ నిర్మాణాలపై ఎవరు పిర్యాదు చేసిన తనకు తెలువదు అని కమిషనర్ అడగాలని సమాధానం చెబుతాడని ప్రజలు చర్చించుకుంటున్నారు. టిపిఓ అందుబాటులో ఉండకపోవడంతో కిందిస్థాయి సిబ్బంది టౌన్ ప్లానింగ్ అధికారులుగా వ్యవహరిస్తూ. అక్రమ కట్టడాలను పరిశీలిస్తూ నిర్మాణదారుల నుండి అందినకాడికి దండుకుంటూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకుండా అక్రమాలను సక్రమాలుగా మారుస్తున్నారని ప్రజల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# ఆదాయం సృష్టిపై ప్రత్యేక దృష్టి సారించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపెల్లి ప్రతినిధి**




జిల్లాలోని మహిళా సంఘాలు ఆదాయం సృష్టించే కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి ఎంపీడీఓ కార్యాలయం ప్రాంగణంలోని జిల్లా మహిళా సమాఖ్య ఆద్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. మహిళా సంఘాలకు అందిస్తున్న స్వశక్తి రుణాలు, రుణాల రికవరీ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలు, మహిళా సంఘాలకు ఉన్న సమస్యలు మొదలగు అంశాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని మహిళా సంఘాలు వారికి అందించిన స్వశక్తి బ్యాంకు లింకేజీ రుణాలు, స్త్రీ నిధి రుణాలు సకాలంలో చెల్లింపులు చేయాలని, ఎన్.పి.ఏ తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మహిళా సంఘాలు తమకు అందుతున్న బ్యాంకు లింకేజీ రుణాలను వినియోగించుకుంటూ ఆదాయం సృష్టించే కార్యక్రమాలు అమలుపై శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, పెట్రోల్ బంక్, కళ్యాణ మండపం నిర్వహణ మొదలగు వివిధ ఆదాయం సృష్టించే కార్యక్రమాలను మహిళా సంఘాలు చేపట్టడంపై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు అందించే బ్యాంకు రుణాలను వినియోగించుకుంటూ వాణిజ్య, వ్యాపార రంగాల్లో మహిళలు వృద్ధి సాధించాలని ప్రభుత్వం సంకల్పించి ఆదిశగా చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం అందించే అవకాశాలను వినియోగించుకుంటూ మహిళలు ఆర్థికంగా స్థిరపడాలని కలెక్టర్ కోరారు. మహిళా సమాఖ్య కార్యాలయానికి అవసరమైన ఫర్నిచర్, టాయిలెట్స్ మరమ్మత్తులు, నూతన టాయిలెట్ నిర్మాణం మొదలగు ప్రతిపాదనలు అందించాలని వాటిని వెంటనే మంజూరు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సరస్వతి, కార్యదర్శి కోమల, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పది సంవత్సరాలుగా ... అసంపూర్తిగా అంగన్ వాడి భవనం..

## -అద్దె భవనంలో చిన్నారుల అవస్థలు -ముస్తఫానగర్ లో అసంపూర్తిగా అంగన్ వాడి భవనం - పట్టించుకోని అధికారులు

**సూర్య గంభీరావుపేట**



ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు అంగన్ వాడి భవనం లేక చిన్నారులు, గర్భినులు బాలింతలు అవస్థలు పడుతున్నారు. గంభీరావుపేట మండలం గ్రామంలో గత పది సంవత్సరాలుగా అంగన్ వాడి భవనం లేక నానా అవస్థలు పడుతున్నారు. 10 ఏళ్ల క్రితం అంగన్ వాడి భవనం నిర్మాణం కొరకు ప్రభుత్వం నిధులు మంజూరి చేస్తే స్లాబ్ వరకు వేసి అసంపూర్తిగా వదిలేశారు. అధికారుల నిర్లక్ష్యంతో భవనం పూర్తి చేయకపోవడంతో అప్పటి నుండి ఇప్పటి వరకు అద్దె భవనంలో కొనసాగుతుండడం గమనార్హం. ఈ గృహం వద్ద చిన్నారులకు ఆటపాటలు నేర్పించడానికి స్థలం సరిపోక నిర్వాహకులు చిన్నారులు పలు ఇబ్బందులు పడుతున్నారు. అంగన్ వాడి భవనం అంటే అధికారులకు ఎందుకింత చిన్న చూపని గ్రామస్తులు వాపోతున్నారు. భవనాన్ని పూర్తి చేయాలని పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న భవనానికి నిధులు మంజూరు చేసి పనులను పూర్తిచేయాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**- అధికారుల నిర్లక్ష్యంతో పనులలో జాప్యం**



అధికారుల నిర్లక్ష్యంతో ముస్తఫా నగర్ గ్రామంలోని అంగన్ వాడి భవన నిర్మాణం అసంపూర్తిగ మిగిలిపోయింది. 10 సంవత్సరాల క్రితం ఐదు లక్షల రూపాయల నిధులతో కొంతమేర పనులు చేసి వదిలేశారు. పక్కా భవనం లేక నిర్వాహకులు చిన్నారులు నాన్న అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి అంగన్ వాడి భవనానికి నిధులు మంజూరు చేసి మిగిలిపోయిన పనులను పూర్తి చేసి తొందరగా వినియోగంలోకి తీసుకురావాలి.

**- దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్, బిజెపి**

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

## - జగిత్యాల ఆర్డీవో మధుసూదన్

**సూర్య జగిత్యాల టౌన్**



వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షార్హులేనని ,జైలు శిక్ష ,జరిమానా తదితర చట్టపరమైన చర్య లు తప్పవని జగిత్యాల ఆర్డీవో,వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి.మధు సూదన్ హెచ్చరించారు. శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం కింద దాఖలు అయిన కేసుల్లో కొడుకులు,కోడళ్ళను ,కూతుర్లను ఆర్డీవో ముందు విచారణకు హాజరయ్యారు. విచారణల్లో మల్యాల మండలం తక్కళ్ళపల్లి గ్రామానికి చెందిన తొట్ల కొమురయ్య, బుగ్గారం మండలం గోపులపూర్ గ్రామానికి చెందిన పెరుమాండ్ల లింగవ్వ ,జగిత్యాల పట్టణం లో వంజరి వాడకు చెందిన కాలేరు ఈశ్వరయ్య, కృష్ణా నగర్ కు చెందిన వేముల లీలావతి ల ఫిర్యాదులపై ఆర్డీవో విచారణలు జరిపారు. తమ కుమారుల నుంచి పోషణ,వైద్య ఖర్చులు, ఆస్తులు తిరిగి ఇప్పించాలనే కేసుల్లో ఆవృద్ధుల తరపున సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తన వాదనలు ఆర్డీవో కు వినిపించారు. కొడుకులు,కోడళ్ళకు ఆర్డీవో కౌన్సెలింగ్ చేశారు. అనంతరం ఆర్డీవో ఫిర్యాదుదారుల, కొడుకుల, కొడళ్ల, కూతుర్ల వాంగ్మూలం లను విని సాక్ష్యాధారాలు పరిశీలించారు. అనంతరం సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లి దండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి, నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి ,తీర్పు లు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలుందని కొడుకుల ను, కోడళ్లను ,కూతుర్లను హెచ్చరిస్తూ తల్లిదండ్రుల పోషణకు,సంరక్షణకు ఆర్డీవో ఆదేశించారు. ఈ విచారణలో ఆర్డీవో కార్యాలయం ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్, సీనియర్ సిటీజేన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కౌన్సెలింగ్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం, వెల్మల ప్రకాష్ రావు, సీనియర్ సహాయకులు పద్మజ, తదితరులున్నారు.

# అనుమతించిన ప్లాన్ ప్రకారమే ఇంటి నిర్మాణాలు చేపట్టాలి

## -మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలో మున్సిపల్లో అనుమతులు ఇచ్చిన ప్లాన్ ప్రకారమే నూతన ఇంటినిర్మాణాలు చేపట్టాలని, వాటికి విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే వారిపై చర్యలు చేపడతామని మున్సిపల్ కమిష నర్ బట్టు తిరుపతి హెచ్చరించారు. శనివారం పట్టణంలోని సాయిరాం పుర కాలనీలో మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన దానిని కోర్టు ఉత్తర్వుల ఆదేశాల మేరకు ఇన్ఫోసిమెంట్ టీం ద్వారా దానిని కూల్చివేయడం జరిగిందని తెలిపారు. ఈ కూల్చేత కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ టీం తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణిలో జీఎంలను బదిలీ చేసిన సీఎండీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న పలువురు జీఎంలను సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జీఎంలు కార్పోరేట్ లో పనిచేస్తున్న (ఐఆర్ అండ్ పీఎం) ఐనాల రవి కుమార్ ను క్వాలిటీ మేనేజ్మెంట్ కు, ఎన్విరోల్మెంట్ లో పనిచేస్తున్న ఐత మనోహర్ ను (సిపి అండ్ పి) కు, క్వాలిటీ మేనేజ్మెంట్ లో పనిచేస్తున్న ఆర్.నారాయణ రావు ను (ఆర్ అండ్ డి)కు, బానోత్ సైదులు ను ఎన్విరో ల్మెంట్ కు, ఏం.విజయ భాస్కర్ రెడ్డి ని సిఎంసి కు, బత్తుల శ్రీనివాస్ రావును (ఐ అండ్ పిఎం) కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# చంద్ర ఘంటా దేవీగా అమ్మవారి దర్శనం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని నవదుర్గా పీఠ క్షేత్రంలో కొలువై ఉన్న నవదుర్గా అమ్మవారు శనివారం చంద్ర ఘంటా దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. మహాపూజ, మంత్ర పుష్పం, వసంతోత్సవం, మాతలచే మణి ద్వీప వర్ణన పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పండ్లలతో ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించారు. నవరాత్రి ఉత్సవాలలో మహిళలు అధిక సంఖ్యలో ఓడిబియ్యం అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మహిళలు , భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవదుర్గా సేవా సమితి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ‘ఖని’ లో ఘనంగా కాకా జయంతి వేడుకలు

## - పేదోళ్ల ధైర్యం కాకా వెంకటస్వామి - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య- గోదావరిఖని**



స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమ నాయకుడు, మాజీ కేంద్రమంత్రి, సీనియర్ పార్లమెంటేరియన్ దివంగత జి.వెంకటస్వామి(కాకా) 95వ జయంతి వేడుకలను శనివారం ఇక్కడి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని కాకా విగ్రహానికి రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తోపాటు పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హాజరై పూలమాలలు వేసి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం కాకా వెంకటస్వామి చేసిన కృషి చిరస్థాయిగా మిగిలిపోతుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదోళ్లకు అండగా నిలబడి వ్యక్తి గురించి మాట్లాడాలంటే ముందుగా గుర్తుకు వచ్చేది కాకా అని అన్నారు. కాకా తెలంగాణ ప్రజల ఆస్తి, పేదోళ్లకు ధైర్యం అని చెప్పుకొచ్చారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించిన కాకా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించారని వివరించారు. రామగుండం నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాల వారి సంక్షేమం కోసం తాను కృషి చేయడం జరుగుతుందని, రామగుండం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నెం1 స్థానంలో నిలపాలనేదే తన లక్ష్యమని అన్నారు. బీఆర్ఎస్? పాలనలో అభివృద్ధి కుంటుపడిందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుందని, కావాలనే తమ పై, తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్? నేతలు బురద జల్లుతున్నారని రాజ్ ఠాకూర్ మండిపడ్డారు. అదేవిధంగా రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ అధ్యక్షతన ఇక్కడి నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో జరిగిన కాకా జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొని కాకా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ఎండి.ముస్తాఫా, దొంత శ్రీనివాస్, కొమ్ము వేణుగోపాల్, శంకర్ నాయక్, నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, సలీం తదితరులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి.మల్లికార్జున్ ఆధ్వర్యంలో జరిగిన కాకా జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముందుగా కేక్ కట్ చేసి, అనంతరం

## పాత్రికేయులకు ప్రమాద బీమా ధీమ

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలం టియూడబ్ల్యూజే ఐజేయూ అధ్వర్యంలో ఎండపల్లి మండల పాత్రికేయులకు ప్రెస్ క్లబ్ అద్యక్షులు నల్లాల కుమార్ ఆధ్వర్యంలో పోస్టల్ ప్రమాద బీమా పాలసీలను ఎండపల్లి సబ్ పోస్ట్ మాస్టర్ సతీష్ కుమార్‌లు పాత్రికేయులకు అందించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాద భీమా పాలసీలు జీవితానికి ధీమా అందిస్తుందని పోస్టల్ శాఖ భీమా పాలసీలో స్టార్ పాలసి ద్వారా 15 లక్షల భీమా తో పాటు,ఆసుపత్రి ఖర్చులు కూడా అందిస్తారని తెలిపారు. ప్రతీ ఒక్కరూ పాలసీలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొడ్డు రాజేశం,ఉపాధ్యక్షులు బాలసాని శ్రవణ్ కుమార్, కోశాధికారి గుండ గంగయ్య, గౌరవ అధ్యక్షులు నాగ సముద్రాల శ్రీనివాస్, సభ్యులు బెత్తపు లక్ష్మీ రాజం,చిలుక సతీష్, ఉప్పు రమేష్ పోస్టల్ సిబ్బంది దేవి వెంకటేష్, అఫ్సర్ లు పాల్గొన్నారు.

## రామకృష్ణ,ఎన్ఎస్వి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలోని రామకృష్ణ, ఎన్ఎస్వి విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం రెడ్డి ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. సాంప్రదాయ దుస్తులలో కోలలు చేతబట్టి విద్యార్థినులు చేసిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చిన తీరు కన్నుల పండుగగా ఉంది. రామకృష్ణ, ఎన్ఎస్వి విద్యాసంస్థల చైర్మన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థినుల సామూహిక నృత్య ప్రదర్శనలు నేత్రానందకరంగా ఉన్నాయని,తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు బతుకమ్మ సంబరాలు పట్టుకొమ్మలన్నారు. ఈ సంబరాలు జగద్విఖ్యాతిని పొందాయని కొనియాడారు. వందలాది విద్యార్థినులు ఆనందోత్సాహాలతో పాల్గొన్న ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబమైన బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని, పూలను దేవునిగా చేసి పూజించే సంస్కృతి భారతదేశానికి మాత్రమే దక్కిందని ఇలాంటి సంప్రదాయాన్ని భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ పల్లెర్ల నరేశ్,ప్రిన్సిపాల్స్ కొక్కుల రాజేందర్,పి.జి.కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకట రమేశ్, ఎన్.ఎస్.వి.డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ మునీందర్ రెడ్డి ఎన్.ఎస్.వి.ఉమెన్స్ డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్ పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటస్వామి జయంతి వేడుకలు

**సూర్య పెగడపల్లి**



దివంగత మాజీ కేంద్ర కార్మికశాఖ మంత్రి, పేద ప్రజల నాయకుడు గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి సందర్భంగా పెగడపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కాకా వెంకటస్వామి జ్ఞాపకాలను స్మృతి చేసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాకా పేదప్రజలకు ఎనలేని సేవలు చేశారని, పేదప్రజల కోసం స్థిర నివాసం కొరకు ఉద్యమం చెసి 80 వేల గుడిసెలకు స్థలాలు ఇప్పించారని, సింగరేణి కార్మికులకోసం అనేక ఉద్యమాలు చేశారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రసాధనలో తనదైన ముద్ర వేశాడని, కాంగ్రెస్ పార్టీ ఎనలేని సేవలు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి, తడగొండ రాజు, సురకంటి సత్తిరెడ్డి ఆకుల విష్ణు, కడారి తిరుపతి, పూసాల తిరుపతి, సింగసాని స్వామి,రవినాయక్, తోట మల్లేశం,మద్దెల సుధీర్,,చెట్ల కిషన్,ఎలగొండ క్రిష్ణహరి, శ్రీరామ్ అంజయ్య,కట్ల సత్తయ్య,శ్యాంసుందర్ రెడ్డి,కట్ల శ్రీను,లింగంపల్లి మహేష్, పెద్ద సత్యం,మారం కొమురయ్య, కురిక్యాల శేఖర్, తిరుపతి,నీరటి రాజు కుమార్, మహేందర్, మారుతి,క్రిష్టోఫర్, కొలిపాక ఆనందం,లైసెట్టి తిరుపతి, మారంపల్లి అంజయ్య,కుంచె రాజేందర్, శేఖర్,నేరెళ్ల రాజేశం గౌడ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు..

## ప్రణుతి కళాశాలలో బతుకమ్మ వేడుకలు

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని ప్రణుతి జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ పద్ధతిలో ముస్తాబై,తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కట్కం రవి,కరస్పాండెంట్ మచ్చ నారాయణ, ప్రిన్సిపాల్ బందెల తిరుపతి,డైరక్టర్స్ రమేష్ రెడ్డి,శివ ప్రసాద్,రాజకిరణ్, వినోద్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ఉన్నతమైనది ఉపాధ్యాయ వృత్తి

**సూర్య, రాయికల్**



పీఆర్ టీయూ టిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాయికల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దాసరి కృష్ణహరిని సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఉత్కృష్టమైనది అని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దే గొప్ప బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దొంతి సతీష్, మండల అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, ఉపాధ్యక్షులు కడకుంట్ల అభయ్ రాజ్,కార్యదర్శి చెట్ పల్లి బాపూరావు,సహ కార్యదర్శి సిలివేరి రమేష్, గాజెంగి రాజేశం,ఉషకోల రాము,గడికొప్పుల నరేష్,దావన్ పెల్లి సురేందర్ పాల్గొన్నారు.

## రీజినల్ స్థాయి బాస్కెట్ బాల్, లాన్ టెన్నిస్ పోటీలు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్,గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఆర్జీ-3, ఎపిఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి బాస్కెట్ బాల్, లాన్ టెన్నిస్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను రామగుండం-3 ఏరియా డిస్పెన్సరి మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడల్లో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా కంపెనీ స్థాయి,కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన రీజియన్ పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ కె.వి.నరసింహారెడ్డి, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



స్వాతంత్ర్య సమరయోధుడు, కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి “కాకా “ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన “కాకా” చిత్రపటానికి అదనపు ఎస్పీ భీమ్ రావు ,పోలీస్ అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుడిగా, సింగరేణి బాంధవుడిగా, కార్మిక పక్షపాతిగా వెంకటస్వామి ఎనలేని సేవలు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీంద్ర కుమార్,A.Oశశి కళ ఆర్.ఐ కిరణ్ కుమార్,పోలీస్ సిబ్బంది, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వెంకట స్వామి జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి 95వ జయంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాక తన జీవితకాలంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారని అన్నారు. ఆయన జీవితం పేదల బాగుకోసమే గడిచిందని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సొల్లు బాబు, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత, యూత్ కాంగ్రెస్ నాయకులు సందమల్ల నరేష్, పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి మిడిదొడ్డి రాజు, సీనియర్ నాయకులు మేకల తిరుపతి, కొలిపాక శంకర్, ఎర్ర రవీందర్, సందమల్ల బాబు, ఎండి. అఫ్సర్, జంగ అనిల్, ఎండి. ఇమ్రాన్, ప్రతాప నాగరాజు, గంట కిరణ్ రెడ్డి, సొల్లు సునిత, నర్సింగ్, ముక్కు రవితేజ, ఎండి. రియాజ్, గొస్కుల మధు, రాజ్ కుమార్, ఇల్లందుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### - మున్సిపల్ కార్యాలయంలో....

మున్సిపల్ కార్యాలయంలో వెంకటస్వామి 95వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక, వార్డు సభ్యులు, కమిషనర్ సల్వాది సమ్మయ్య, కార్యాలయ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, ఇంచార్జీ మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ జి. సాంబరాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎండి. రషీద్, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# స్కూలు బిల్డింగ్ ఖాళీ చేయాలని వారసులు కానీ వ్యక్తుల జులుం

## - 800మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరం
## - సిపికి ఫిర్యాదు చేసినా హుదా స్కూల్ యాజమాన్యం

**సూర్య కరీంనగర్ టౌన్**

నగరంలోని కోట్ల శేఖాన్, సవారన్ స్ట్రీట్ ప్రాంతంలోని కేకే హాస్పిటల్ ముందు వీధిలోని ఇటీవలి కాలంలో మూతపడిన మెల్ రోజ్ స్కూల్ బిల్డింగ్‌ను తాము లీజుకు తీసుకొని నడిపిస్తున్నామని, ఇటీవలే సదరు భవన యజమాని అకాల మరణం చెందడంతో తక్షణమే భవనాన్ని ఖాళీ చేయాలని కొంతమంది వచ్చి తమపై దాష్టీకాన్ని ప్రదర్శించి బెదిరింపులకు పాల్పడుతూ తాము లీదుకు తీసుకున్న భవనంలో అక్రమంగా ప్రవేశించి నిర్మాణాలను ధ్వంసం చేసిన నవాబ్ స్కూల్ యజమానులు ఫసియుద్దీన్, మిన్ హాజ్, రజియుల్లా ఖురేషి అనే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, స్కూల్ పిల్లల భవిష్యత్తును కాపాడాలని హుదా స్కూల్ చైర్మన్ అహ్మద్ అబ్దుల్ అజీమ్, జిల్లా పోలీసు కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పోలీసు కమిషనర్ కు టౌన్ ఏసీపీ, టూటౌన్ సిఐలకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ మెల్ రోజ్ స్కూల్ బిల్డింగ్ యజమాని అయిన ఇఫ్ఫత్ యాస్మిన్ తో, సాక్షుల సమక్షంలో రాబోయే 15 సంవత్సరాల లీజు అగ్రిమెంట్ ను చేసుకొని, తాము గత ఐదు నెలల నుంచి అట్టి భవన ఆధునికరణ కోసం సుమారు 50లక్షల రూపాయలను ఖర్చు చేసి నిర్మాణ పనులు చేపట్టామన్నారు. బిల్డింగ్ ఓనర్ ఇఫ్ఫత్ యాస్మిన్ కంటే భర్త చనిపోయి ఉండటంతో, వీరికి ఎవరు సంతానంఎవరూ లేకపోవడంతో, ఆమె ఆరోగ్యం



క్షీణించి సహకరించకపోవడంతో స్కూల్ బిల్డింగును అద్దెకు తీసుకోవాలని మమ్మల్ని సంప్రదించారని పేర్కొన్నారు. వీరి బాగోగులు చూస్తున్న సమీర్ అనే వ్యక్తి సాక్షిగా పెట్టి, అగ్రిమెంట్ లీజు ను మార్చి నెలలో చేశారని, అధికారికంగా ఏప్రిల్ నెలలో లీజు అగ్రిమెంట్ ను సాక్షుల సమక్షంలో చేసుకున్నామని చెప్పారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 7వ తేదీన రాత్రి మా బిల్డింగ్ ఓనర్ అయిన ఇఫత్ యాస్మిన్ అకాల మరణం చెందడంతో, కొందరు బంధువులుగా చలామణి అవుతున్న మరొక ప్రైవేట్ స్కూల్ నడుపుతున్న వ్యక్తులు మధ్యలో వచ్చి బిల్డింగ్ ఓనర్ చనిపోయారని, ఆమె మాకు బంధువుతుందని బుకాయిస్తూ, తక్షణమే స్కూల్ బిల్డింగ్ను ఖాళీ చేయాలని, మేము నిర్మించిన ర్యాంపును, దొంగ చాటున రాత్రి వేళలో వచ్చి ధ్వంసం చేశారన్నారు. మమ్మల్ని బెదిరింపులకు పాల్పడుతూ ఇష్టానుసారంగా మాట్లాడుతూ దౌర్జన్యానికి దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పాఠశాలలో 800 మంది స్కూల్ పిల్లలు నర్సరీ నుండి పదవ తరగతి వరకు చదువుతున్నారని, వారందరి భవిష్యత్తు అగమ్య గోచరంగా మారే ప్రమాదం ఉందని, ప్రైవేటు టీచర్లు సైతం రోడ్డున పడతారని, తాము సుమారు 50లక్షల వరకు ఖర్చు చేసి భవనాన్ని ఆధునికరించామని, తమ వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉందని, చెప్పినప్పటికీ ఫసియోద్దీన్ నవాబ్, మిన్ హాజ్, రజీవుల్ల ఖురేషిలకు చెప్పినా వినిపించుకోలేదన్నారు. తమపై దురుసుగా మాట్లాడుతూ జులుం చేస్తున్నారని ఆరోపించారు. మా బిల్డింగ్ ఓనర్ బ్రతికి ఉన్నప్పుడు ఏ ఒక్కరోజు బంధువులుగా చలామణి అవుతూ వస్తున్న వీరు, ఏ ఒక్కరోజు కనిపించలేదని, వీరి గురించి తమ బిల్డింగ్ ఓనర్ తమకు ఎప్పుడూ వాకబు చేయలేదని, అయినప్పటికీ వారి వారసులు ఎవరైనా ఉంటే భవనాన్ని తీసుకోవడంలో తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ మా లీజు అగ్రిమెంట్, మా స్కూల్ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని లీజు అగ్రిమెంట్ ను కొనసాగించమని ప్రాధేయపడిన వినకుండా దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ కూలీలను భయభ్రాంతులకు గురి చేస్తూ చంపుతామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. దీనిపై పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశామని వీరందరిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని తమ స్కూల్ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మా స్కూల్ పిల్లలకు తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హుదా స్కూల్ బోర్డు డైరెక్టర్స్ అబ్దుల్ రబ్ ముజాహిద్ లతీఫి, ఖాలీద్ లతీఫి తదితరులు పాల్గొన్నారు.

## రాజపల్లిలో వ్యక్తి దారుణ హత్య

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం రాజపల్లి గ్రామంలో శనివారం రాత్రి నోముల రాజు(35) అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడని గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటనపై గ్రామ కార్యదర్శి కృపారాణి ఫిర్యాదు పోలీసులకు చేయగా, హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ, టౌన్ సిఐ తిరుమల్ గౌడ్, ఎస్ఐ యూనస్ అహ్మద్ అలీలు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. రాత్రి నిద్రిస్తున్న సమయంలో రాజును పదునైన ఆయుధంతో హత్య చేసినట్లు వారు నిర్ధారణకు వచ్చారు. గత కొంత కాలంగా కుటుంబ సభ్యుల మధ్య ఆస్తుల విషయంలో వివాదం చోటు చేసుకున్నట్లు తెలిసింది. ఈ హత్య ఆస్తి కుటుంబ కలహాల వల్లనే జరిగినట్టు భావించి మృతుడు రాజు తల్లిదండ్రులు చంద్రయ్య, ఎల్లమ్మ, సోదరుడు అంజి లను పోలీసులు విచారిస్తున్నారు. పూర్తి విచారణ అనంతరం హత్యపై పూర్తి వివరాలను అందజేస్తామని ఏసిపి శ్రీనివాస్ జీ తెలిపారు.

## కాక జయంతి సందర్భంగా పండ్లు పంపిణీ

**సూర్య ఓదెల**



ఓదెల మండలం కొలనూర్ గ్రామంలోని ప్రభుత్వాసుపత్రిలో కాకా జయంతి వేడుకలు నిర్వహించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ వెంకటస్వామి 95 వ జయంతి సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఢిల్లీ శంకర్,కుంచం మల్లయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల శివశంకర్, బొంగోని రాజయ్య, జంగం కొమరయ్య, మేకల సమ్మయ్య, గడ్డం రాజ్ కుమార్ రెడ్డి, బండారి చంద్రయ్య, సిరిశెట్టి ఓదెలు, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు రాని బాధితులకు ఎంఆర్పీఎస్ అండా

**- జిల్లా ఇంచార్జి వెంకట స్వామి**

**సూర్య, వీణవంక**



రెండో విడత దళిత బంధు రాని బాధితులకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అండగా ఉంటుందని జిల్లా ఇంచార్జి ఇంజం వెంకట స్వామి అన్నారు. త్వరలో దళిత బంధు బాధితులకు అండగా హుజురాబాద్‌కు రాబోతున్న కార్యచరణలో భాగంగా శనివారం వీణవంక మండల కేంద్రంలో ఎంఆర్పీఎస్ జిల్లా ఇంచార్జి ఆధ్వర్యములో సుమారు 50 మంది బాధితులు ర్యాలీగా బయలుదేరి స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయానికి చేరుకొని ఎంపిడిఓకు రెండో విడత దళిత బంధు వెంటనే మంజూరి చేయాలని డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రేణుకుంట్ల సాగర్, అంబాల మధునయ్య, కండె మహేందర్‌తో పాటు వివిధ గ్రామాల దళిత బంధు బాధితులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన అదనపు కలెక్టర్

**సూర్య-సుల్తానాబాద్**



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తాగునీటి సమస్యను విద్యార్థులు, అధ్యాపకులు ఇటీవల అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా స్పంచిన వెంటనే వాటర్ ప్లాంట్‌ను స్పందించిన కలెక్టర్ శనివారం ప్రభుత్వ కలశాలలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి విద్యార్థులకు, అధ్యాపకులకు త్రాగునీరు అందించారు. వ్యయప్రయాసాలకు ఓర్చి విద్యార్థులకు జీవాధారమైన చక్కటి నీటిని సమకూర్చి విద్యార్థుల పట్ల అవ్యాజమైన ప్రేమను కనబరిచిన ఆదర్శ అధికారికి కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రామచంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఎస్ జి ఎఫ్ ట్రైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి పెద్ది పార్ధును అడిషనల్ కలెక్టర్ అభినందించారు. అనంతరం కళాశాలలో విద్యార్థులు ఆటపాటలతో, కోలాటాలతో బతుకమ్మ పండగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కాక జయంతి వేడుకలు

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

శనివారం రోజున దివంగత మహానేత పేదల పాలిట పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గడ్డం వెంకటస్వామి (కాక) జయంతి వేడుకలు సందర్భంగా స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిల చేతుల మీదుగా వెంకట స్వామి చిత్రపటానికి పువ్వులు మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం వారి సేవలనుకొనియాడారు ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి,కార్పొరేటర్ బి.శంకర్ నాయక్, సాగంటి శంకర్, మాజీ డైరెక్టర్ జక్కుల దామోదర రావు పాల్గొని మాట్లాడారు కార్యక్రమంలో కిసాన్ నాయక్ మార్క రాజు, చక్రపాణి, తిరుపతి రెడ్డి, యాదగిరి తిరుపతి, అనుము రాములు, సారయ్య, దశరథం, మార్కండేయ, మెతుకు అవినాష్, అప్సర్, సాయిలు, కుమార్, నారాయణ రెడ్డి అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## కాకా వెంకటస్వామి ఆశయ సాధనకు కృషి చేయాలి

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య - సుల్తానాబాద్**



మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి 95వ జయంతిని పురస్కరించుకొని శనివారం పట్టణ కేంద్రంలోని కాకా విగ్రహానికి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాకా జయంతి సందర్భంగా అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, పెద్దపల్లి మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాశరావు, అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్, చిలుక సతీష్, వేగోలం అబ్బయ్య గౌడ్, పార్టీ కౌన్సిలర్లు, కాకా అభిమానులు పాల్గొన్నారు.

## బుధవారం పేటలో పర్యటించిన ఎన్ ఎల్ ఎం కమిటీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బుధవారంపేట గ్రామంలో నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీమ్ సభ్యులు బాల మురళి, సునీల్ లు పర్యటించారు. కేరళ రాష్ట్రం నుండి వీరు పర్యటనకు ఇక్కడికి వచ్చారు. గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. స్వశక్తి మహిళల పొదుపులు ఇతర అంశాలపై వివరాలు సేకరించారు. ప్రభుత్వ పెన్షన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఎపిడి కొమ్మెర సత్యనారాయణ, ఎంపిడిఓ బద్రి శైలజా రాణి, విజిలెన్స్ ఆఫీసర్ కొమురయ్య, ఎస్ బిఎం సిరిపురం రాఘవులు, ఈసీ రాసపెల్లి లక్ష్మణ్, ఎపిఎం గొట్టే స్వరూప రాణి, టెక్నికల్ అసిస్టెంట్ లింగాల సుప్రియ, మల్క అఖిల, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ జట్టుకు జెర్సీల అందజేత

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని వెంకట్రావుపేటలో నిర్వహిస్తున్న కెపిల్ క్రికెట్ టోర్నీలోలో పాల్గొనే క్రికెట్ జట్టుకు కోనరావుపేట ప్యాక్స్ వైస్ చైర్మన్ అనుపాటి భూమారెడ్డి క్రికెట్ జట్టుకు జెర్సీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని,క్రీడా స్ఫూర్తితో తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. క్రీడల వల్ల శారీరక మానసికంగా ఎంతో ఉల్లాసానిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 14 విభాగంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు మునీర్ ఎంపిక

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం నిజామాబాద్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఎండి మునీర్ అండర్ 14 విభాగంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు శనివారం ఎంపికయ్యారు. మహబూబ్ నగర్ జిల్లా గద్వాల్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు మునీర్‌ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి షాబొద్దీన్, ఫిజికల్ డైరెక్టర్ అజయ్ కుమార్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో జరుగు క్రికెట్ పోటీల్లో పాల్గొననున్న మునీర్‌ను పాఠశాల సిబ్బంది, జగిత్యాల ఎస్సై పిల్లి రామచంద్రం గౌడ్,ఏ ఏ పి చైర్మన్ మంగ,పూర్వ విద్యార్థుల సంఘం,గ్రామస్తులు అభినందించారు.

## యువకులకు ఉత్సాహాన్ని కలిగించేందుకే క్రికెట్ పోటీలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ఏర్పాటు చేయగా శనివారం పోటీలను ప్రారంభించారు. సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రాజన్న సిరిసిల్ల జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామల రమేష్ జ్ఞాపకార్థం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను ఏర్పాటును ప్రారంభించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ దసరా సెలవులను పురస్కరించుకొని యువకులకు ఉత్సాహాన్ని కలిగించేందుకు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి పోటీలలో విజేతలకు 20,000,రన్నర్ కు 10000 రూపాయలు బహుమతిగా అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పూర్మని లింగారెడ్డి,ప్రధాన కార్యదర్శి దేవన పెల్లి, ఉపాధ్యక్షులు వంకాయల కార్తీక్,కోశాధికారి కీసరి నాగరాజు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య,వైద్య శివప్రసాద్, కల్లూరి చందన, కౌన్సిలర్ గెంటియాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కుల,మత భేదం లేకుండా అందరి సంక్షేమం కోసం పనిచేస్తా

## - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య, రాయికల్**

అభివృద్ధి విషయం లో రాజకీయాలకు అతీతంగా ఉంటానని,కుల,మత భేదం లేకుండా అందరి సంక్షేమం కోసం అహర్నిశలు పని చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ పట్టణ గూడెటి రెడ్డి సంఘంలో రాయికల్ పట్టణ,మండలానికి చెందిన 40 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 9 లక్షల 66 వేల రూపాయల విలువగల చెక్కులను, అలాగే 25 మంది ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి,షాది ముభారక్ ద్వారా మంజూరైన 25 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అందజేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి,సిఎం సహాయ నిధి చెక్కులు నిరుపేదల పాలిట వరం అని,కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇంకా కొన్ని పెండింగ్ లో ఉన్నాయని,తమ దృష్టికి వచ్చిందని త్వరిత గతిన మంజూరుకు చొరవ



తీసుకుంటానని అన్నారు.వరద ప్రభావిత ప్రాంతాలలో తాత్కాలిక మరమ్మత్తులు కోసం 30 లక్షల నిధులు మంజూరు అయ్యాయని,పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను, ప్రజా ప్రతినిదులను ఆదేశించారు.తెలంగాణ రాష్ట్రం లో విద్య, వైద్యానికి పెద్ద పీఠ వేయడం జరుగుతుందని,ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డుల ప్రక్రియ పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభం అయిందని,పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలుకు దోహదం చేస్తుందన్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల కేటాయింపు విషయంలో సమస్య తన దృష్టికి వచ్చిందని,పరిష్కరిస్తానని అన్నారు.రైతులకు వరి ధాన్యం కొనుగోలు విషయం లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి అని,ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు.రాయికల్ పట్టణం లో లైబ్రరీ ఏర్పాటుకు కృషి చేస్తానని,జిల్లా కలెక్టర్ కూడా సానుకూలత వ్యక్తం చేశారు అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ మోర హనుమండ్లు,వైస్ ఛైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు,ప్యాక్స్ ఛైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్ ఖయ్యూమ్, ఎంపీడీవో చిరంజీవి,నాయకులు రవీందర్ రావు,కొల శ్రీనివాస్,మర్రిపల్లి శ్రీనివాస్ గౌడ్,మోహన్,ముఖీధ్,జక్కుల చంద్ర శేఖర్, ముత్తన్న,రాజమౌళి,సమల్ల వేణు,పల్లపు నర్సయ్య,లక్ష్మి నారాయణ,నరేష్,ప్రవీణ్,మాజీ సర్పంచులు,ఎంపీటీసీ లు,ప్రజా ప్రతినిదులు,నాయకులు, ధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెంకటస్వామి జయంతి వేడుకలు

**సూర్య -కోరుట్ల**

బలహీనవర్గాల ఆశాజ్యోతి, ఇల్లు లేని నిరుపేదలకు గూడును చూపించిన దళిత నేత గడ్డం వెంకటస్వామి 95వ జయంతి సందర్భంగా శనివారం కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో వెంకటస్వామి చిత్రపటానికి ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం బి.ఆర్ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వెంకట స్వామి గూడు లేని నిరుపేదల కోసం వారి గూడు కోసం పోరాడి, గుడిసెలను వేయించి ఆయన ఇంటి పేరే గుడిసెల వెంకటస్వామిగా మార్చుకున్నారన్నారు. కార్మిక, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పేద ప్రజల అభ్యున్నతి కోసం, జీవితాంతం పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి వెంకటస్వామి అన్నారు.



ఆయన ఐదుసార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా, పిసిసి అధ్యక్షునిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ కి ఎంతో పేరు తెచ్చారు.ఆయన ఏ పదవి చేపట్టిన ఏ పదవికైనా వన్నె తెచ్చారని అన్నారు. దేశంలోనే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. దళితుల అభ్యున్నతి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఘనత వెంకట స్వామికి దక్కుతుందన్నారు. ఆయనను ప్రతి ఒక్కరూ కాకా అని పిలుచుకునే వారని, ఆయనను ఎంతగానో గౌరవించే వారిని అన్నారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పలువురికి పండ్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బలిజ పద్మా , మోర్తాడ్ లక్ష్మీనారాయణ, గంధం గంగాధర్ , బద్ది సుజాత మురళి ,సంఘ రాష్ట్ర నాయకులు , ఉయ్యాల నరసయ్య, బలిజ రాజారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, నాయకులు పసుల కృష్ణ ప్రసాద్ , పసుల రాంప్రసాద్, సిరికొండ (పోతారం) రాములు, సామల వేణుగోపాల్, పసుల చిన్నయ్య, గోరు మంతుల నారాయణ, మారంపల్లి నరసయ్య, బలిజ శివ ప్రసాద్, పలువురు అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో కాక జయంతి వేడుకలు

**సూర్య, రాయికల్**



మాజీ కేంద్రమంత్రి, స్వర్గీయ జి.వెంకట స్వామి(కాకా)జయంతి పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహించుటకు ఆదేశించినందున, కాకా జయంతి ఉత్సవాలు రాయికల్ పురపాలక సంఘం లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాక చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు.4వ వార్డు కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి, కమీషనర్ ఏ.జగదీశ్వర్ గౌడ్,మేనేజర్ బి.వెంకటి,జే.ఏ.ఓ.శివకుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సూర్య, మెట్‌పల్లి:-**



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవ పథకం ఆద్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తాము పేరించిన బతుకమ్మలతో కళాశాల ఆవరణలో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ బతుకమ్మ, దాండియా నృత్యాలు చేశారు. అనంతరం బతుకమ్మ సద్దులు ఒకరికొకరు పంపిణీ చేసుకొని బతుకమ్మలను స్థానిక ఎస్సారెస్పీ కాలువలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గోవిందుల వెంకటేష్,అధ్యాపకులు సిహెచ్. శ్రీనివాస్. జగపతి,శ్రీనివాస్, మహేశ్వరి,నర్సయ్య రాజేశ్వరరావు, సుదర్శన్,ప్రతిభ మంజుల, స్వర్ణలత, జమున, జాకీర్, నాగేశ్వర్,జ్ఞానేశ్వర్, ఫాతిమా,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## దేవి మండపాలలో అన్నదాన మహోత్సవం

### - అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శనం

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణం మార్కండేయ నగర్ లో శ్రీ నవదుర్గ సేవ సమితి అధ్వర్యంలో,అలాగే రామాజీ పేట్ లో శ్రీ దుర్గ సేవా సమితి(ఇప్ప వద్ద) ప్రతిష్ఠించిన అమ్మవారు శనివారం అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమానికి రాయికల్ లో మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు,కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, పిఎసిఎస్ ఛైర్మెన్



ఏనుగు మల్లారెడ్డి,కౌన్సిలర్ మ్యాకల కాంతారావులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రామాజీపేట శ్రీ దుర్గా సేవాసమితి ఆధ్వర్యంలో దుగ్యాల లత రమపతి రావు సహకారంతో భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో దీక్షా స్వాములు, భక్తులు, మహిళలు, నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.రాయికల్ పట్టణంలోని సంఘమిత్ర యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గాదేవి శ్రీ శాకాంబరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు.

## గజ వాహనంపై ఊరేగిన స్వామి వారు

**సూర్య, కోరుట్ల టౌన్**

దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజైన శనివారం రాత్రి శ్రీ వెంకటేశ్వర స్వామి, అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనరసింహస్వామి గజ వాహనంపై పట్టణంలోని వీధుల గుండా ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.

## గల్ఫ్ దేశంలో ఘనంగా
## మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు జయంతి వేడుకలు

**సూర్య, కోరుట్ల రూరల్**




కాంగ్రెస్ ధ్రువతార,మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు గారి 97వ జయంతి సందర్భంగా ఖతర్ లో ఘనంగావేడుకల ఎనిర్వహించుకున్నారు. మాజీమంత్రి, అభివృద్ధి ప్రదాత జువ్వాడి రత్నాకర్ రావు విగ్రహం ఏర్పాటు ఆనందదాయకమని ఖతర్ దేశంలో హర్షం వ్యక్తం చేసిన జువ్వాడి అభిమానులు గల్ఫ్ దేశం ఖతర్ లో కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన పలువురు అభిమానులు పాల్గొని జన్మదినన్ని ఘనంగా జరుపుకున్నారుజువ్వాడి అభిమాని ముహమ్మద్ నసీర్ మాట్లాడుతూ. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో దివంగత నేత కాంగ్రెస్ ధ్రువతార ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు,అభివృద్ధి ప్రధాత స్వర్గీయ శ్రీ జువ్వాడి రత్నాకర్ రావు 97 వ జయంతి సందర్భంగా వెటర్నరీ యూనివర్సిటీ ముందు జువ్వాడి రత్నాకర్ రావు స్మారక విగ్రహము ఏర్పాటు చేసి, ఆవిష్కరణ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేయడం చేశారు. జువ్వాడి రత్నాకర్ రావు సర్పంచ్ స్థాయి నుంచి మంత్రి పదవి స్థాయి వరకు బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం చివరి క్షణం వరకు అలుపెరగని కృషి చేయడం జరిగిందని,జువ్వాడి ఆశయాల సాధన కోసం కృషి చేస్తున్న జువ్వాడి సోదరుల నాయకత్వం బలపరుస్తున్నామని,విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన పరిశ్రమలు,ఐటి,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,పార్లమెంటు సభ్యులైన గడ్డం వంశీ,చామల కిరణ్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ లకు,శాసన మండలి సభ్యులకు,శాసనసభ సభ్యులకు,ప్రజాప్రతినిధులకు ముఖ్యంగా జువ్వాడి అభిమానులకు, ప్రజలకు,కాంగ్రెస్ కుటుంబానికి ముహమ్మద్ నసీర్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రావణ్ కున్నపల్లి,ఆసీఫ్ ఖాన్, మణికంఠ రెడ్డి, ప్రవీణ్ దేంగేటి, ఖాజా నవాజ్, మలవత్ గోవింద్, రమేష్ జనగం, మనోజ్ బక్కశెట్టి లు పాల్గొన్నారు.

## ఆర్డీఓ కార్యాలయంలో కాకా జయంతి వేడుకలు

**సూర్య, జగిత్యాల టౌన్**



జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం లో శనివారం కాక వెంకటస్వామి 95వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ స్వామి చిత్ర పటానికి ఆర్డీఓ పులి మధు సుధన్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాకా వెంకట్ స్వామి పేద వర్గాల, అణగారిన వర్గాల, అట్టడుగు వర్గాల కోసం నిరంతరం తపించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏవో తఫేజ్ఉల్ హుస్సేన్, కుమారస్వామి, అచ్యుత రెడ్డి ,చరణ్, మూర్తి గౌస్ షరీఫ్ ,అర్చన, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ప్రజల నాయకుడు కాకా

### - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**సూర్య, జగిత్యాల ప్రతినిధి:**



గరీబోళ్లకు గొంతుకై.. అన్నార్థులకు ఆపన్న హస్తమై.. ఉద్యమకారులకు ఉక్కుపిడికిలై.. మేరా సఫర్.. జనతా కే సాథ్ అంటూ కడవరకూ తపించి... తెలంగాణ కోసమే శ్వాసించిన మహనీయుడు కాకా అని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. శనివారం కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మాజీ కేంద్రమంత్రి జి. వెంకటస్వామి (కాకా) జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనేక కార్మిక ఉద్యమాలలో ప్రత్యక్షంగా పోరాటం చేశారని, కార్మికుల పక్షాన అనేక ఉద్యమాలు నిర్వహించి లక్షలాది మంది కార్మికుల జీవితాలకు బాటలు వేశారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేశారని, కాకను స్ఫూర్తిగా తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, గౌతమ్ రెడ్డి, కలెక్టరేట్ ఏ. ఓ. హన్మంత రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాయిబాబా, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రోజుకు 2 లక్షల 10 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరపాలి

## - ఓపెన్ కాస్ట్‌లో ఉన్న నీటిని పూర్తిగా తొలగించాలి
## - రోజుకు 15 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి
## - అన్ని ఏరియాలో జనరల్ మేనేజర్లకు సింగరేణి సిఎండీ ఎన్.బలరాం ఆదేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**




వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో నిర్దేశిత వార్షిక ఉత్పత్తి లక్ష్యాలు సాధించడం కోసం ఇకపై రోజుకు కనీసం రెండు లక్షల పదివేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా జరపాలని, 15 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్‌ను తొలగించాలని సింగరేణి సిఎండీ ఎన్.బలరాం ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ఆయన హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బొగ్గు ఉత్పత్తి, రవాణాపై సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాల కారణంగా ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇంకా పెద్ద ఎత్తున నిల్వ ఉన్న నీటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని, అవసరమైతే అదనపు పంపులు వినియోగించాలని ఆదేశించారు. తద్వారా నిర్దేశిత ఓవర్ బర్డన్ తొలగింపు, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించడం సాధ్యమవుతుందన్నారు. అన్ని ఏరియాల జీఎంలు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అలాగే బొగ్గు నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, వినియోగదారుల విశ్వాసాన్ని మరింతగా చూరగొనాలని సూచించారు. ఈ ఏడాది ప్రారంభం కావాల్సిన నైనీ బొగ్గు బ్లాక్, వీకే ఓపెన్ కాస్ట్, రొంపేడు ఓపెన్ కాస్ట్, గోలేటి ఓపెన్ కాస్ట్ గనులకు సంబంధించి ప్రాథమిక అటవీ పర్యావరణ అనుమతులను సాధించడం జరిగిందని కనుక గనుల ప్రారంభానికి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటి వరకు ప్రతీ ఏరియా సాధించిన ఉత్పత్తి లక్ష్యాలను సమీక్షించారు. ఇప్పటికే అర్ధ సంవత్సరం పూర్తయిన సందర్భంగా మిగిలిన తెరిపి కాలంలో ఇచ్చిన లక్ష్యాలను దాటి ఉత్పత్తులు సాధించాలన్నారు. ఏరియా జనరల్ మేనేజర్లు సూచించిన కొన్ని సమస్యలపై తక్షణమే స్పందిస్తూ వాటి పరిష్కారం కోసం వెంటనే ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, జి.వెంకటేశ్వర రెడ్డి, జనరల్ మేనేజర్ (కో-ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ రవిప్రసాద్, జనరల్ మేనేజర్ (సి. పి. పి.) పి.రవికుమార్, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, వివిధ విభాగాల కార్పొరేట్ జనరల్ మేనేజర్లు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

## కొండగట్టులో 100 గదుల నిర్మాణం

**- స్థలాన్ని పరిశీలించిన టిటిడి ఇంజనీర్ల బృందం**

**సూర్యమల్యాల**



తిరుమల తిరుపతిదేవస్థానం ద్వారా కొండగట్టులో 100 గదుల నిర్మాణం కోసం సందర్భంగా శనివారం ప్రముఖ పుణ్యక్షేత్ర కొండగట్టు దేవస్థానం యందు నిర్మాణం స్థలాన్ని టీటీడీ ఇంజనీర్ బృందం ఈ ఈ డి నాగరాజు ఏ ఈ నాగరాజ్ స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రామకృష్ణారావు ఏఈఓ అంజయ్య ఆలయ సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణ తీర్పులు పునః పరిశీలించాలి

**సూర్య గంభీరావుపేట**



ఎస్సీ వర్గీకరణ తీర్పును పున పరిశీలించాలని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట మండల కమిటీ అధ్యక్షుడు గన్నే నాగరాజు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రద్దు అయ్యేంతవరకు వర్గీకరణ వ్యతిరేక కమిటీ గ్రామస్థాయి రాష్ట్ర స్థాయి వరకు ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా అధికార ప్రతినిధులు ఎగదండి స్వామి బండ రమేష్ ఎడబోయిన రాజు మల్యాల రాజ్వీర్ భోగన్నగారి రాజనర్స్ వార ధనరాజ్ గడ్డి హరీష్, శంకర్ పాల్గొన్నారు.

## 53 మంది ఇసక దొంగల అరెస్టు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మండలంలోని మానేరు వాగు నుండి ఇలాంటి పర్మిషన్ లేకుండా ఇసుక తరలిస్తున్న 53 మంది డ్రైవర్లను జమ్మికుంట పోలీసులు అరెస్టు చేశారు. గత నెల 26న నాలుగు టిప్పర్లు ఇసుక దంపు దొరికిన కేసులో కాంట్రాక్టర్ అయిన మాధవరావును పట్టుకొని అతను ఇచ్చిన సమాచారం మేరకు విలాసాగర్ గ్రామస్తులైన 52 మంది ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లు ఓనర్లు తాము మానేరు వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలించి అమ్ముకొనుటకు పరిమళ కాలనీ, శంభునిపల్లి వద్ద దంపుగా పెట్టినామని అంగీకరించారు. 53మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇంకా ఈ కేసులో కొంతమంది పరారీలో ఉన్నారని సిఐ రవి తెలిపారు.

## వెంకటస్వామి సేవలు చిరస్మరనీయం

**సూర్య, రాయికల్**



మాజీ కేంద్ర మంత్రి కీ.శే గడ్డం వెంకట స్వామి జయంతి సందర్భంగా రాయికల్ తహసిల్దార్ కార్యాలయంలో వారి చిత్ర పటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో తహసిల్దార్ యం.ఏ ఖయ్యూం, గిర్దావార్ పద్మయ్య,సీనియర్ సహాయకులు రమేష్,కార్యాలయ సిబ్బది తదితరులు పాల్గొన్నారు.

## నేడే కృష్ణ మందిర నిర్మాణానికి భూమి పూజ

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల ఇస్కాన్ సెంటర్ ఆధ్వర్యంలో నేరెళ్ల ఇస్కాన్ సెంటర్లో శ్రీకృష్ణ మందిరం నిర్మాణంకు నేడు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సిరిసిల్ల ఇస్కాన్ సెంటర్ ఇంచార్జ్ ప్రాణనాథ అచ్యుతాదాస్ తెలిపారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్బు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిరిసిల్ల ఇస్కాన్ సెంటర్ ఇన్చార్జి ప్రాణనాథ అచ్యుతాదాస్ మాట్లాడుతూ ఇస్కాన్ సెంటర్ ఆధ్వర్యంలో నేరెళ్ల గ్రామంలో ఉన్న పది ఎకరాలలో శ్రీకృష్ణ మందిర నిర్మాణనికి ఉదయం 10 గంటలకు జరుగుతుందని తెలిపారు.మొదట నగర సంకీర్తన తదనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం జరుగుతుందని ఇట్టి దైవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు.

## కేంద్ర బృందం సభ్యులు పర్యటన

**సూర్య పెద్దపల్లి రూరల్**

మండలంలోని నిట్టూరులో కేంద్ర బృందం సభ్యులు పర్యటించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించిన నిధులతో చెప్పట్టిన పనులు, పెన్షన్‌లు, గ్రామ పంచాయతీ రికార్డులు, పీఎం ఎఫ్ ఎం ఈ ద్వారా లబ్ధి పొందిన వారితో ఉపాదిపై అడిగి తెలుసుకున్నారు.ఎస్ బి ఎం రాఘవ్వులు, విజిలెన్స్ అధికారి కొమురయ్య, ఎంపిడోవో ఘనుకోట శ్రీధర్, ఏపీవో రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి శరత్ బాబు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట గ్రామానికి చెందిన ఏనుగందుల దేవయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను శాలివాహన కుమ్మరి మండల సంఘం సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.బాధిత కుటుంబానికి శాలివాహన కుమ్మరి మండల సంఘం ఆధ్వర్యంలో 50 కేజీల రైస్ బ్యాగులను అందజేశారు.ఈ కార్యక్రమంలో శాలివాహన కుమ్మరి సంఘం మండల అధ్యక్షులు వంగపల్లి పరశురాములు, ఉపాధ్యక్షులు ఇద్దగిరి రవి, ప్రధాన కార్యదర్శి వంగపల్లి దేవరాజు, కోశాధికారి బిక్కునూరు భూమలింగం, దుంపెటి ప్రదీప్, యూత్ అధ్యక్షులు రాము, ఎనగందుల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్,టీచర్ ఓటర్లు దరఖాస్తులను కార్యాలయంలో అందజేయాలి

**సూర్య, రాయికల్**

రానున్న పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా అర్హులైన గ్రాడ్యుయేట్ (పట్టభద్రులు),ఉపాధ్యాయులు ఓటరు నమోదు కొరకు ఎవరైతే ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొన్నా అభ్యర్థులు,అట్టి దరఖాస్తులను తహసీల్దార్ కార్యాలయంలో ధృవీకరణలతో పాటు సమర్పించాలని రాయికల్ తహసిల్దార్ ఎమ్.ఏ. ఖయ్యూం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు, అలాగే ఉపాధ్యాయ రంగంలో పనిచేస్తున్న అభ్యర్థులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## రోడ్డు గుంతలు పూడ్చిన మల్యాల ఎస్సై నరేష్

**- పర్యవేక్షించిన మల్యాల సిఐ నీలం రవి**

**సూర్య మల్యాల**



జగిత్యాల, కరీంనగర్ ప్రధాన రహదారి కొండగట్టు స్టేజ్ వద్ద రోడ్డు గుంతల మయమై మారగా వర్షానికి గుంతల్లో నీరు చేరి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా కలుగుతుంది ఈ పరిస్థితులను గమనించిన మల్యాల ఎస్సై నరేష్ తన సొంత డబ్బులతో జెసిబి సహాయంతో స్వయంగా గుంతలుపూడ్చేశారు శ్రమదానం కార్యక్రమంలో నీలం రవి పాల్గొన్నారు ఈ సందర్భంగా సిఐ పర్యవేక్షించి పలు సూచనలు, సలహాలు తెలిపారు పోలీసుల శ్రమ దానం వారి సేవా భావం చూసి మండల ప్రజలు వాహనదారులు పోలీసులను కొనియాడారు

## గ్రామపంచాయతీకి వీధి దీపాలు వితరణ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని మంగళపల్లి గ్రామ పంచాయతీ కి 15 వేల విలువైన వీధి దీపాలను మాజీ సర్పంచ్ ఉప్పుల శ్రీనివాస్ శనివారం పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. గ్రామంలో బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాలకు 15 వేల విలువైన 30 వాట్స్ గల 30 వీధి దీపాలను కొనుగోలు చేసి గ్రామ పంచాయతీ ఆయన అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనను అభినందించారు.

## ప్రభుత్వం కాటన్ చీరల తయారీకి ముందుకు రావాలి

**- కాటన్ వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘుల ఐక్యవేదిక**

**సూర్య సిరిసిల్ల టౌన్**




రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఇచ్చే చీరల ఆర్డర్లు కాటన్ పరిశ్రమకు అప్పగించాలని తద్వారా కాటన్, పాలిస్టర్ పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయని సిరిసిల్ల కాటన్ వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఐక్యవేదిక జౌలీ శాఖ ఏడికి వినతిపత్రం ఇచ్చారు.శనివారం రోజున సిరిసిల్ల కాటన్ వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో టెక్స్టైల్ ఏడికి వినతి పత్రం ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘ సభ్యులకు చీరలు ఇవ్వాలని నిర్ణయాన్ని మా ఐక్యవేదిక స్వాగతిస్తుందని అన్నారు.గత ప్రభుత్వం ఇచ్చిన బతుకమ్మ చీరలు పూర్తిగా పాలిస్టర్ తో తయారు చేసిన చీరలు ఇవ్వడం వలన ప్రజలకు దానివలన ఎటువంటి ఉపయోగం లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే చీరలలో కాటన్ ఉపయోగించి తయారు చేయడం వల్ల కాటన్ పరిశ్రమకు జీవం పోసినట్లు అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి కాటన్ పరిశ్రమ,పాలిస్టర్ పరిశ్రమ రెండు సమపాలలో మనుగడ సాగేలా పాలిస్టర్,కాటన్ ఉపయోగించి చీరలను తయారు చేయించాలని ఐక్యవేదిక కోరింది.ఈ కార్యక్రమంలో కాటన్ అనుబంధ సంఘాల ఐక్యవేదిక సభ్యులు గౌడ సురేష్, తాటిపాముల దామోదర్,పిస్క మధు,కట్టెకోల లక్ష్మీనారాయణ,చిలుక రాజేశం,కోడం ఆనంద్ బాబు,గౌడరాజు,గాజుల రవి,గౌడ వాసు,మ్యాన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం వెంకటస్వామికి ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



దివంగత మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి జయంతిని పురస్కరించుకొని సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళా చక్రపాణి, కమిషనర్ మీర్జా వసహత్ అలీ బేగ్,వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్‌లు ఘన నివాళులు అర్పించారు.మున్సిపల్ కార్యాలయంలో గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుడిక్యాల రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకునూరి బాలరాజు మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో గడ్డం వెంకట్ స్వామి జయంతి

**సూర్య బోయినపల్లి**



స్వర్గీయ గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా బోయినపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బీమా జయ శీల ఆధ్వర్యంలో గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో యంపిఓ శ్రీధర్ జి రవింధర్,ఎ పి ఓ సబిత, జి సురేష్ కుమార్, శ్రీనివాస్,జి వంశీకృష్ణ రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్స్,పాల్గొన్నారు.

# గ్రామ పాలనలో నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి

**- ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు, స్కిల్ డెవలప్మెంట్ సర్వే అక్టోబర్ 10 లోపు పూరి చేయాలి**

**- మేజర్ గ్రామ పంచాయతీల పని తీరు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

గ్రామ పాలనలో నిర్దేశిత లక్ష్యాల సాధనకు అధికా రులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి గ్రామ పంచాయతీల పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ గ్రామ పంచా యతీలలో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను పరిశీలించి అక్టోబర్ 10 లోపు పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు. చెరువుల ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ పరిధిలోకి లే ఔట్లు వస్తున్నాయో లేదో నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎల్.ఆర్.ఎస్



సంబంధించి అవసరమైన డాక్యుమెంట్లను పలు మార్లు దరఖాస్తుదారులకు ఫోన్ చేసినప్పటికీ సమర్పించని దరఖాస్తులను షార్ట్ ఫాల్ పెట్టి రివర్ట్ చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీల లో పన్ను వసూలు చాలా తక్కువగా ఉందని, అక్టోబర్ నెలాఖరు వరకు నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు పన్ను వసూలు చేయాలని కలెక్టర్ పంచాయతి కార్యదర్శులకు సూచించారు. గ్రామ పంచాయతీలలో అందుబాటులో ఉన్న నిధుల ప్రకారం చేపట్టాల్సిన ప్రాధాన్యత పనుల ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత కల్పించాలని, ప్రతిరోజు చెత్త సేకరణ జరగాలని, అక్టోబర్ నెలాఖరు వరకు సేగ్రిగేషన్ షెడ్ల పూర్తిస్థాయిలో వినియో గంలోకి రావాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పంచాయతీలోని మల్టీ పర్పస్ వర్కర్ల జీతాలు ప్రతి నెలా అందేలా చూడాలని అన్నారు. పంచాయతీలలో వ్యాపారం నిర్వహించే వారు ట్రేడ్ లైసెన్సులు పొందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపీడీవోలు, ఎంపీఓ లు, పంచాయతీ సెక్రటరీలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థలో కాకా జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థ ఆర్జీ-2, ఆర్జీ-3, ఏపీఎ డివిజన్ లలో కేంద్ర కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) 95వ జయంతి వేడుకలను జిఎం కార్యాలయాలలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ-2 జిఎం ఎల్.వి.సూర్యనారాయణ, ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతి నిధ్య సంఘాల నాయకులు కోట రవీందర్ రెడ్డి, సంతోష్, ఎస్వోటు జిఎంలు జి.రఘుపతి,బి.సత్యనారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుద ర్శనం, అధికారులు పి.రాజారెడ్డి, రాజేంద్ర కుమార్, పి.డి.సుధాకర్, కె.ఐలయ్య,బి.వి.సత్యనారాయణ, షబిరుద్దీన్ విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఆర్జీ-2 డివిజన్లో జరిగిన కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, సిఎంఓఏఐ ప్రతినిధి నితిన్ కుమార్, అఫిషియేటింగ్ ఎస్ఓటు జీఎం ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం (పర్సనల్) &అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, పర్యావరణ అధికారి సురేష్ బాబు, ఫైనాన్స్ డిజిఎం వెంకట రామచంద్ర, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయ్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, పర్చేజ్ ఎస్ఇ పందరీనాథన్, ఏంవిటిసి మేనేజర్ మురళీకృష్ణ, డివై.ఎస్ఇ (ఐఈ) రాజన్న, ఐటీ మేనేజర్ నారాయణ, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, జీఎం ఆఫీస్ పిట్ సెక్రటరీ మహేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణిని కాపాడడంలో "కాకా" సేవలు చిరస్మరణీయం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థను తీవ్ర నష్టాల నుంచి కాపాడడంలో నాటి కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి విశేషమైన కృషి చేశారని, ముఖ్యంగా అప్పులపై కేంద్ర ప్రభుత్వం మారిటో రియం ప్రకటించేలా చేసి సంస్థను ఆదుకున్నారని జనరల్ మేనేజర్ (కో-ఆర్డినేషన్) ఎస్.డి.ఎం. సుభాని పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో శనివారం ఉదయం జరిగిన స్వర్గీయ గడ్డం వెంకటస్వామి 95వ జయంతి ఉత్సవం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మంత్రి వెంకట స్వామి ప్రత్యేక చొరవ వల్లనే కార్మికులకు పెన్షన్ సౌకర్యం వర్తించిందని, అలాగే అనేక పరిశ్రమలలో కార్మికులకు మెరుగైన పథకాలు అమలు చేయడంలో శ్రీ వెంకట స్వామి ప్రత్యేక చొరవ చూపారని పేర్కొన్నారు. తన జీవితాంతం కార్మిక వర్గ సంక్షేమానికి, పేదల అభివృద్ధికి పాటుపడ్డారనీ, ఆయన పోరాట స్ఫూర్తి, లక్ష్యసాధన గుణాలు అందరికీ ఆదర్శప్రాయం అని పేర్కొన్నారు. ముందుగా గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి అతిథులు, సింగరేణి భవన్ ఉద్యోగులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) రవి ప్రసాద్, శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ సంజీవరెడ్డి, చీఫ్ ఆఫ్ పవర్ విశ్వనాథరాజు, ఏజీఎం (ఫైనాన్స్) చక్రవర్తి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఎన్.భాస్కర్, ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, పాల్గొన్నారు.

## పిఎసిఎస్ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య ఓదెల**



మండలంలోని పోత్కపల్లి గ్రామంలో శనివారం రోజు కోటి రూపాయలకు పైగా నిధులతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని,గోదాము ను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, కే డి సి సి బ్యాంకు చైర్మన్ కొండూరు రవీందర్ రావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం సహకార సంఘం పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే విజయ రమణా రావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి తరుగు లేకుండా కొనుగోలు చేసి రైతులకు న్యాయం జరిగేలా చేశానని ఇక ముందు కూడా ఆ విధంగా చర్యలు తీసుకుంటానని అన్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంలో అక్రమ ఇసుక రవాణాను ఆడుకోవడం జరిగిందని ఇకముందు కూడా ఇసుక రవాణా కాకుండా తాను ముందు ఉంటానని ఆయన అన్నారు. మండలంలోని ఓదెల, కొలనూర్, కనగర్తి, గుంపుల గ్రామాల్లో ధాన్యం గోదాముల నిర్మాణానికి కృషి చేస్తానని ఆయా గ్రామాల్లో ప్రభుత్వ భూమిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, స్థానిక సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, వైస్ చేర్మన్ తాళ్లపల్లి సదయ్య, అంజి రెడ్డి,తహసిల్దార్ యాకన్న, ఎంపీడీవో తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, గుండేటి ఐలయ్య యాదవ్, బైరి రవి గౌడ్, సుల్తానాబాద్ మాజీ సింగిల్ విండో పాలకవర్గంతో పాటు పలువురు పెద్దపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

## ఉద్యోగాలు పొందినవారికి సన్మానం

**సూర్య పెగడపల్లి**



డీఎస్సీ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించిన వారిని పెగడపల్లి ఎస్సై సిహెచ్ రవి కిరణ్ శాలువాతో సన్మానించారు. ఇటీవల వెలువడిన ఫలితాల్లో లింగాపూర్ గ్రామానికి చెందిన తడగొండ నరేష్, రాజారాం పల్లి తండా కు చెందిన నగవత్ స్వప్న, ఉద్యోగాలు సాధించారు. వారి ప్రతిభకు మెచ్చి శనివారం శాలువాతో సన్మానించి అభినందించారు. మీ ప్రతిభ స్ఫూర్తిదాయకం కావాలని మీ స్ఫూర్తితో మరెందరో ఉద్యోగాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సంపత్ గౌడ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన (కాక) జి.వెంకట స్వామి జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాలో ఇబ్బంది రావద్దు

**సూర్య పెగడపల్లి**



తాగునీటి సరఫరాలో సాంకేతిక ఇబ్బం దులు రాకుండా పరిష్కరించాలని జిల్లా గ్రామీణ త్రాగునీటి సరఫరా ఎగ్జి క్యూటివ్ అధికారి రమేష్ అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం గ్రామీణ మంచినీటి సహాయకుల శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగునీటి సరఫరాలో ఏర్పడే టువంటి సాంకేతిక ఇబ్బందులను పరిష్కరించడానికి, ప్రతి గ్రామ పంచా యతీ నుంచి ఒకరు లేదా ఇద్దరిని చేసి మంచినీటి సహాయకుడిగా ఎంపిక చేసి వారందరికీ శిక్షణ ఇస్తామని, నాలుగు రోజుల శిక్షణలో భాగంగా ఎలక్ట్రికల్,హ్యాండ్ పంప్ రిపేర్లు, పైప్ లైన్, నీటి నాణ్యత పై అవగాహన కల్పిస్తామన్నారు. శిక్షణ పొందిన వారు తాగునీటి సమస్య తలెత్తకుండా చూస్తారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఏ శ్రీనివాసరెడ్డి, ఎంపీ ఓ, ఎం మహేందర్, ఏ ఇ ఇ లక్ష్మీ ప్రసన్న, రాజేందర్, పాల్గొన్నారు.

## ఉప కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయండి

**సూర్య, హుజురాబాద్**




రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే వెనుకబడిన కులాలకు మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని, ఎస్సి ఉప కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి తమ సమస్యల పరిష్కారా నికి కృషి చేయాలని బేడ బుడగ జంగం, జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు అన్నారు. శనివారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్లో విలేకరుల తో ఆయన మాట్లాడుతూ ఎస్సి ఉప కులాలకు కార్పొరేషన్ ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ప్రయోజనం కలుగుతుందని అన్నారు. గత కొన్ని ఏళ్లుగా హుజురాబాద్ లోని బుడగ జంగం కాలనీలో నివసిస్తున్న ప్రజల ఇబ్బందు లు ఎవరూ తీర్చలేదని, హామీలు ఇచ్చిన వారు తప్ప పరిష్కరించిన వారు లేరని అన్నారు. కానీ ఇటీవల హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ కు తమ సమస్యను విన్నవించిన వెంటనే కాలనీకి వచ్చి సమస్యలను విని తెలుసుకొని రోడ్లపై మొరం పోయించి తాత్కాలిక పరిష్కా రం చూపారన్నారు. అధికారులకు చెప్పి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానన్న ప్రణవ్ బాబుకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తుర్పాటి లింగయ్య, రాష్ట్ర నాయకులు వానరాశి జాన్, చింతలంజి, మండల నాయకులు కడమంచి స్వామి, తూర్పాటి శంకర్, తూర్పాటి రామచంద్రం, గంధం మధు, భూతం అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో బతుకమ్మ సంబరాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

గోదావరిఖని మార్కండేయ కాలనీలోని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ డాక్టర్ నాగండ్ల రవికుమార్ హాజరై మాట్లాడారు. మన తెలంగాణ సంస్కృతిలో ప్రధాన భూమిక పోషించే బతుకమ్మ సంబరాలను ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా నిర్వహిస్తామని, భగవంతుని నిత్యం పూజించే పూలను భగవంతునిగా భావించి పూజించడం తెలంగాణ సంప్రదాయానికి ఒక గొప్ప కీర్తిని తెచ్చి పెట్టిందని అన్నారు. అలాంటి బతుకమ్మ పండుగను మన కళాశాలలో నిర్వహించుకోవడం అదృష్టంగా భావించడం జరుగుతుందని అన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో డైరెక్టర్ నాగండ్ల జమున సమక్షంలో మహిళ ఉపాధ్యాయులు అనూష, కృష్ణవేణి, విజయ, విద్యార్థినిలు బతుకమ్మలు పేర్చి సాంప్రదాయ పద్ధతిలో ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకన్న, అకడమిక్ ప్రిన్సిపాల్ ఎస్.తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

